సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 27 మార్చి 2025 పేజీలు : 8

# 4 ముఖ్యమైన రోడ్ల నిర్మాణానికి సహకరించాలి



## శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 26)ః వికారాబాద్ జిల్లా పరిసర ప్రాంతాలలో గల సుమారు 10 వేల కోట్ల విలువగల 4 ముఖ్యమైన రోడ్ల నిర్మాణానికి సంబంధిత మంత్రులు సహకరించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం అసెంబ్లీలో పెండింగ్‌లో ఉన్న రోడ్ల పై స్పీకర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నో రోజుల నుండి పెండింగ్‌లో ఉన్న అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ ఫోర్ లైన్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ రోడ్డు అనేకమంది ప్రమాదాలకు గురై చనిపోతున్నారని తెలిపారు. మిగతా 3లో

# పారా హుషార్ ....!

- నాటి ఉత్సాహం నేడు కనుమరుగు
- గ్రామాలలో సేద తీరుతున్న కాంగ్రెస్ క్యాడర్
- పొంచి ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల ముప్పు
- పట్టు బిగిస్తున్న బీఆర్ఎస్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 26): పదేళ్ల తరువాత కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చి ఏడాది పూర్తిచేసుకుంది. ఎన్నికల వేళ అప్పట్లో అధికార బీఆర్ఎస్‌ను గద్దె దించ డానికి కాంగ్రెస్ క్యాడర్ ఎంతో కృషిచేసిన మాట వాస్తవమే. ఆ ఫలితమే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ విరామం తరువాత అధికారం చేపట్టింది. కేసిఆర్ పాలనపై ప్రతిపక్ష పార్టీ నాయకులుగా, కార్యకర్తలుగా ఎప్పటికప్పుడు ఆ నాటి ప్రభు త్వాన్ని కాంగ్రెస్ ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేసింది. తీరా అధికారం రావడంతో గ్రామాలలో చాలామేరకు నాయ కులు, కార్యకర్తలు హ్యాపీగా తమ స్వకార్యాలకు పరిమితమైపోయారు. ఇదే అదునుగా చేసుకుని కొద్ది పాటి తేడాతో ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ స్థానిక సంస్థల ఎన్నికల్లో పంజా విసిరేందుకు సిద్ధమవుతుంది. షాద్‌నగర్ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై మేజర్‌న్యూస్ ప్రత్యేక కథనం.. మిగతా 2లో

## అయ్యప్ప ఆలయ అభివృద్ధికి

# సంపూర్ణ సహకారం

విగ్రహ ప్రతిష్ఠాపణోత్సవాల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 26): నందిగామ అయ్యప్ప దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సంపూర్ణ సహకారం అందిస్తానని షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. భక్తులు, దాతల సహకారంతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్న ఆలయకమిటి సభ్యులను ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు ఆయన పేర్కొ న్నారు. నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్ప దేవాలయంలో గణపతి, అయ్యప్పస్వామి, మాళికాంబ అ మ్మవారి విగ్రహ ప్రతిష్టాప ణోత్స వాల ను బుధవారం గురుస్వామి గిరీష్‌నాయర్, ఆలయకమిటి సభ్యులు ఆధ్వ ర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కనివిని ఎరుగని రీతిలో నందిగామ అయ్య ప్ప పుణ్యక్షేత్రాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అయ్యప్ప ఆలయానికి పునాది వేసిన గురుస్వామి సతీష్ నాయర్ సేవలను ఆయన కీర్తించారు. అంతకుముందు నందిగామ మాజీ సర్పం చ్ వెంకట్‌రెడ్డి ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జిల్లెల్ల బాల్ రెడ్డి, మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింహులు, మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, చంద్రపాల్ రెడ్డి, నాయకులు తులసి రామ్, కావలి కృష్ణ, నవాబ్ పేట రవీందర్‌గౌడ్, జ్ఞానేశ్వర్, పాత్లావత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు విడుదల...



## కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(మార్చి 26)ః తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, ఇందిరా మహిళా శక్తి పథకం అమలు చేస్తూ మహిళా అభ్యునతికి అనేక రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. అందులో భాగంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు అందిస్తుంది. మన వికారాబాద్ జిల్లాలో మొత్తం 10805 సంఘాలకు గాను ఏప్రిల్ 2024 నుండి జనవరి 2025 వరకు బ్యాంకు లింకేజి మరియు స్త్రీనిధి ఋణాలకు రూ.20.35 కోట్ల రూపాయలు మంజూరి చేయడం జరిగిందని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.దీనికి మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తపరుస్తూ తెలంగాణా ముఖ్య మంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క)కు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలపడం జరిగింది. అదేవిధంగా మా మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

# మాజీ కాదు... ఇంకా కౌన్సిలరే



- అడిగింది ఇచ్చుకో... అడ్డగోలుగా కట్టుకో
- సుతారి గూడలో ఎక్కడ చూసినా అక్రమ కట్టడాలే
- మొద్దు నిద్రలో పురపాలక సంగం అధికారులు
- ఇష్టారాజ్యంగా దోపిడీ
- 70శాతం నిర్మాణాల్లో నిబంధనల అతిక్రమణలే
- ప్రభుత్వ ఆదాయానికి రూ. కోట్లలో గండి
- అక్రమ నిర్మాణాల వెనక మాజీ కౌన్సిలర్

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 26) :** ఇంటి దొంగని ఈశ్వరుడైనా పట్టలేరు అన్నట్టుగా తయారైంది. గుండ్లపోచంపల్లి పురపాలక సంగం పరిధిలోని టౌన్ ప్లానింగ్ శాఖ అధికార వ్యవస్థ తీరు. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన ఈ శాఖలోనే కొందరు ఇంటి దొంగల్లా తయారైనట్లు విమర్శలు గుప్పుమంటున్నాయి. నిబంధనలను అతిక్రమించి నిర్మాణాల ద్వారా అపరాధ రుసుము లేదా ట్యాక్స్ రూపంలో ఖజానాకు చేరాల్సిన లక్షల ఆదాయాన్ని దొడ్డిదారిన దర్జాగా దండేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ తన కింది స్థాయి సిబ్బంది కనుసన్నల్లో దోపిడీ హవా నడుసున్నట్లు తెలియవస్తోంది. గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో టౌన్ ప్లానింగ్ శాఖలో సాగుతున్న ఈ దోపిడీ ద్వారా నెలకు రూ.కోటికి పైనే ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లుతుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి.

**రోజు రోజూకూ అభివృద్ధి చెందుతూ..:**

మహానగరంగా విస్తరిస్తున్న గుండ్లపోచంపల్లి పురపాలక సంఘంలోని టౌన్ ప్లానింగ్ శాఖలో అక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. మిగతా 3లో

# అయ్యప్ప అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**– షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి**




నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 26): అయ్యప్ప అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ఆకాంక్షించారు. నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్పదేవాలయంలో బుధవారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపణోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి పాల్గొని ఆలయకమిటి సభ్యులు, వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయకమిటి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగా నర్సింహులు, కాంగ్రెస్ నాయకులు దేపల్లె కుమార్ గౌడ్, దేపల్లె అశోక్‌గౌడ్, జటావత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసంకు దరఖాస్తు చేసుకోండి

**– ఎంపీడీవో కుసుమ మాధురి**



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 26) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం కు మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ఆమనగల్లు ఎంపీడీవో కుసుమ మాధురి కోరారు. బుధవారం మాట్లాడుతూ రాయితీలతో అందించే వివిధ యూనిట్ల కు ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈ బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల నిరుద్యో గులనుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఆసక్తి ఉన్నవారు ఏప్రిల్ 5వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని దరఖాస్తు సెట్ లు రెండింటిని ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని ఆమె కోరారు.

# ప్రజా సమస్యలపై నిరంతరం కృషి

## కె లక్ష్మీనారాయణ




జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 26):శ్రీరామ కాలనీ ప్రజల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తానని జల్ పల్లి మున్సిపాలిటీ 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 18 వ వార్డులో గత కొన్ని రోజులుగా డ్రైనేజీ సమస్యతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ బుధవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి గల్ఫర్ మిషిన్ తో డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,ప్రజాప్రతినిధులుగా ఉన్నా లేకున్నా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించినప్పుడే, నిజమైన నాయకుడిగా గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ జిహెచ్ఎంసి సూపర్వైజర్ బి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# పారా హుషార్ ....!




**మొదటిపేజీ తరువాయి...** అధికారం రాకముందు.. వచ్చిన తరువాత.. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ గత ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేఖతను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో గ్రామీణ స్థాయి నుండి కాంగ్రెస్ క్యాడర్ పూర్తిగా విజయవంతం అయ్యింది. పదేళ్ల తరువాత షాద్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయడంకా మోగించి జెండా ఎగరేసింది. అలా స్వల్ప మెజారిటీతో గెలుపును దక్కించుకున్న కాంగ్రెస్ నాయకులు ప్రజలకు మరింత చేరువయ్యేందుకు కృషిచేయడంలో నేడు పూర్తిగా విఫలమవుతున్నార నే విమర్శలున్నాయి. కాంగ్రెస్ నాయకత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కోక్కటిగా అమలు చేస్తున్న క్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఓ వైపు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును పర్యవేక్షిస్తూనే నియోజకవర్గ అభివృద్ధిపై ఫోకస్ చేశారు. ప్రతి రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటూనే నియోజకవర్గానికి మరిన్ని నిధులు తెచ్చే పనిలో పడ్డారు. ఇదిలా ఉండగా అధికారంలోనికి రాకముందు గ్రామాలలో చురుకుగా పనిచేసిన నాయకులు నేడు ఆ స్థాయిలో స్పందించకుండా ఇంకా హనీమూన్ పీరియడ్‌నే ఎంజాయ్ చేస్తున్నారనే విమర్శలున్నాయి. ప్రజలతో సంబందాలపై ఎన్నికలకు ముందు గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల పనితీరుకు, ప్రస్తుత పనితీరు పూర్తి భిన్నంగా ఉందనే విమర్శలు వెల్లడవుతున్నాయి. చాలావరకు నాయకులు సొంత కార్యకలాపాలకే పరిమితమై ప్రభుత్వ పథకాలను, సంక్షేమాన్ని ప్రజల ముందుకు తీసుకుపోవడంలో కాసింత వెనక పడుతున్నారనే చెప్పవచ్చు. సామాజిక మాద్యమాల్లో గాని యువజన సంఘాల సమావేశాల్లో గానీ, పార్టీ కార్యకలాపాలలో సహితం అప్పటి మాదిరిగా యాక్టివ్ రోల్ పోషించకుండా తాము అధికారంలోనికి వచ్చేశాం అనే భావనలో నిమగ్నమయిపోయాని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదే అదునుగా బీఆర్‌ఎస్ క్యాడర్ తమ పని తాము చేసుకుంటూ పోతున్నారు. సామాజిక మాద్యమాలతో పాటుగా అన్ని వేదికల్లోనూ కాంగ్రెస్ పాలనను ఎండగడుతూ ముందుకు సాగుతున్నారు.

**ఇలా అయితే కష్టమే...!**

స్థానిక సంస్థల ఎన్నికలు పొంచిఉన్న తరుణంలో గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీరు మార్చుకోకుంటే ఆ పార్టీకి నియోజకవర్గంలో గట్టి దెబ్బ తప్పదనే అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. ఓటమిని చవిచూసి కసితో ఉన్న బీఆర్‌ఎస్ క్యాడర్ ఏ చిన్న అవకాశం వచ్చినా త మకు అనుకూలంగా మార్చుకుంటూ ముందుకు పోతుండగా గ్రామాలలో అధికారం మాదే ఉందిగా అన్న దీమాతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. మండల పార్టీ అద్యక్షులు వారి వారి మండలాల పరిధిలోని గ్రామాల పరిస్థితిపై ప్రత్యేక కార్యాచరణ తీసుకోకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం ఉంది.

**అలకపాన్పులో వలస నాయకులు..**

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు చాలామందే ఉన్నారు. అయితే ఎన్నికల తరువాత కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చిన కొద్ది కాలానికే గ్రామాలలో కాంగ్రెస్ కొత్త, పాత నాయకుల మద్య కాస్త దూరం పెరుగుతూ వచ్చింది. పలు గ్రామాలలో మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి నాయకులు జోక్యం చేసుకుని సర్దిచెప్పే ప్రయత్నం చేసినప్పటకి అది పూర్తి స్థాయిలో పనిచేయలేదనడానికి నేడు గ్రామాలలో ఉన్న పరిస్థితే నిదర్శనంగా చెప్పవచ్చు. అధికారంలో ఉన్నారు కావున ఈ విషయాన్ని కొంతమంది బహిరంగంగా అంగీకరించక పోయినా అలకపాన్పులో ఉన్న వారి వాస్థవ పరిస్థితి ఇదేననే విషయాలు సర్వత్రా వెల్లడవుతున్నాయి. ఇదిలాగే కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలే అవకాశం లేకపోలేదు. అందుకే ముందుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు 'పారాహుషార్' కావాల్సి ఉంది.

# కమిషనర్‌కు తలంటిన నేతలు...

- కమిషనర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు
- మున్సిపల్ గ్రామాల ప్రజలను భయభ్రాంతులకు గురి చెయ్యొద్దు కమిషనర్‌కు చివాట్లు పెట్టిన ఎమ్మెల్యే
- ఎండాకాలం గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోండి



మొయినాబాద్ మేజర్ న్యూస్( మార్చ్ 26 ) మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎంకేపల్లి గ్రామంలో మంగళవారం ఇంటి పన్ను వసూళ్లకు వెళ్లిన మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ పన్ను కట్టలేదని ఓ ఇంటికి తాళం వేసి గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేసిన సంఘటన దళితుల ఇళ్లపై కమిషనర్ కన్నెరా అనే వార్త బుధవారం సూర్యపత్రిక ప్రచూరించింది సూర్య కథనానికి స్పందించిన స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య గురువారం మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి ఇంటి పన్ను వసూళ్లకు వెళ్లి ఇంటికి తాళం వేసి గ్రామస్తులతో ఆయన ప్రవర్తించిన తీరుపై మండిపడ్డారు గ్రామాల్లో ఉన్నవి ఫ్యాక్టరీలు కాదు పెద్ద పెద్ద దుకాణాల సముదాయాలు కావు నీ తీరు మార్చుకోవాలని కమిషనర్ను హెచ్చరించారు మొయినాబాద్ మండలాన్ని గ్రామాలు అభివృద్ధి కొరకే మున్సిపల్ పరిధిలోకి తీసుకున్నారు తప్ప అమాయకమైన ప్రజలను అధికారులు హింసించాలనే ఉద్దేశంతో కాదని అన్నారు మొదట మున్సిపల్ విధివిధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించి ఆ తర్వాత ఇంటి పన్నుల విషయం చెప్పాలన్నారు ముఖ్యంగా ఎండాకాలం వచ్చింది కాబట్టి గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు సరిగ్గా వస్తున్నాయా లేవా చూసుకొని ప్రజలకు నీటి సమస్య లేకుండా




చూసుకోవాలని అధికారులను ఆదేశించారు మరోసారి అధికారుల నుండి ప్రజలకు ఏ సమస్య రాకూడదని అధికారులను హెచ్చరించారు టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్....

కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో అధికారులు ఎవరూ సరిగ్గా పనిచేయడం లేదని ఏ అధికారి ఎప్పుడొస్తున్నారో ఎప్పుడు వెళ్తున్నారో ప్రజలకి ఎవరికీ అర్థం కావడం లేదని అన్నారు ఎంకేపల్లి గ్రామంలో ఇంటి పన్ను కట్టలేదని ఓ దళితుడి ఇంటికి తాళం వేయడం కమిషనర్ అహంకారానికి నిదర్శనంగా కనిపిస్తుంది మొదట గ్రామాలలోని సమస్యలపై దృష్టి సారించండి గ్రామస్తులు సహకరిస్తారు గ్రామపంచాయతీల కంటే మున్సిపల్ పాలనే బాగుంది అనే ఆలోచనలు ప్రజల్లో రావాలి అది రావాలంటే మున్సిపల్ కమిషనర్ తీరు మారాలి కనకమామిడి మోహన్ రావు......

మొయినాబాద్ టౌన్ లో వారానికి ఒకరోజు కూడా మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు నీళ్ల కొరకు ఏ అధికారికి ఫోన్ చేయాలో ఇంతవరకు ప్రజలకు అవగాహన కల్పించలేదు గ్రామపంచాయతీ ఉన్నప్పుడు ఎవరికి నీళ్లు అవసరం వచ్చినా మిషన్ భగీరథ నీళ్లు రాకపోయినా పంచాయితీ నుండి వాటర్ ట్యాంకర్ పంపించేవారు మున్సిపల్ కమిషనర్ వచ్చిన తర్వాత వాటర్ ట్యాంకులు పంపొద్దు అని మున్సిపల్ అధికారులకు కమిషనర్ హుకుం జారీ చేయడం సరైనది కాదు మీరు రూల్స్ మాట్లాడాలి అనుకుంటే వారానికి నాలుగు రోజులు ప్రతి కాలనీకి నీళ్లు వదలండి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోండి

# మాజీ కాదు... ఇంకా కౌన్సిలరే...



**మొదటిపేజీ తరువాయి...** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో గృహాలు, అపార్ట్మెంట్లు, వ్యాపార సముదాయాలు భారీగా నిర్మాణాలు జరుగుతున్నాయి. అయితే గత కొన్నేళ్లుగా అడ్డగోలు దోపిడీకి అలవాటు పడ్డ అధికారులకు, అక్రమంగా కోట్లు దండుకోవాలనుకునే మాజీ కౌన్సిలర్ కి వరంగా మారింది. నిర్మాణం జరుగుతుందంటే చాలు... ఆ నిర్మాణం వద్ద స్థానిక నాయకుడిని, మాజీ కౌన్సిలర్



ని అంటూ గద్దలా వాలిపోయి టౌన్ ప్లానింగ్ సిబ్బంది ద్వారా కథలు నడుపుతూ.. అధికారికంగా అనుమతి కోసం ప్రభుత్వానికి చెల్లించే దానికంటే అధిక సొమ్మును వసూళ్లు చేస్తున్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. టౌన్ ప్లానింగ్ శాఖలో చేతివాటం టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ తో పాటు సిబ్బంది రియల్ వ్యాపారులతో, బిల్డర్లతో కుమ్మక్కై గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో ప్రభుత్వ నిబంధనలను పాతరేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**సుతారిగూడెంలో ఎక్కడ చూసిన అక్రమ కట్టడాలే :** గుండ్లపోచంపల్లి పురపాలక సంగం పరిధిలోని సుతారిగూడలో ఎటు చూసినా అక్రమ కట్టడాలే దర్శనమిస్తున్నాయి. మాజీ కౌన్సిలర్ అండదండల తో అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సుతారిగూడలో ఇంత జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. గుండ్ల పోచంపల్లి పురపాలక సంగం అంటేనే అక్రమ కట్టడాలకు అడ్డా అనే విమర్శలు ఉన్నాయి. కళ్ల ముందే అక్రమ కట్టడాలు కనిపిస్తున్న చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఏమి పట్టనట్లుగా వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**అక్రమంగా కమర్షియల్ కట్టడాలు :** సుతారిగూడలోని ప్రభుత్వ పాఠశాల ముందు



ఎలాంటి అనుమతులు లేకుండా కమర్షియల్ కట్టడాలను చేపడుతున్నారు. అదే ప్రాంతంలో నాలాను కబ్జా చేసి భవన నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఈ భవన నిర్మాణానికి సైతం పురపాలక సంగం నుంచి అనుమతులు లేవని అయితే వీటిని స్థానిక మాజీ కౌన్సిలర్ అండదండలతో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కౌన్సిలర్ల పదవీకాలం పూర్తి అయిన ఇంకా కౌన్సిలర్ల హవా కొనసాగడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.



## 4 ముఖ్యమై రోడ్ల నిర్మాణానికి సహకరించాలి

**మొదటిపేజీ తరువాయి...**

అదేవిధంగా 4 ముఖ్యమైన రోడ్ల గురించి చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి గట్కారిని కలువడం జరిగిందన్నారు. సుమారు రూ.10,000 కోట్ల నిధులతో 4 రోడ్డు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి ఈ రోడ్లపై పూర్తి నివేధిక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయం నుండి సంబంధిత మంత్రుల వద్ద పెండింగ్ ఉందన్నారు. ఈ పెండిగ్ ఫైల్స్‌ను వెంటనే పూర్తి చేసి తమకు నివేధిక ఇస్తే ఆ నివేధిక డిల్లీ తీసుకెళ్లి నిధుల మంజూరుకై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నాలుగు రోడ్లు ముఖ్యమైనవని సంబంధిత మంత్రులు తమకు సహకరించాలని కోరారు.

# పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి సహకారంతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



దోమ, మేర్‌న్యూస్ (మార్చి 26)ః
దోమ మండల పరిధిలోని అయినా పూర్ గ్రామంలో బుధవారం పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి సహకారంతో నాలుగు లక్షల యం జి ఎన్ ఆర్ ఇ జి యస్ కేంద్ర నిధుల తో ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను మేకల బాబయ్య, నల్ల మై భయ్యా కొనసాగిస్తున్నామన్నారు. దశలవారీగా గ్రామంలోని 8 వా వార్డులో సి. సి పనులు అని చేపడతామని పేర్కొన్నారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని గ్రామ అభివృద్ధితోనే దేశ అభివృద్ధి జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అయినా పూర్ పంచాయతీ కార్యదర్శి నరేందర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత జాఫర్,బిజెపి ఓ మోచ్చ మండల అధ్యక్షుడు గోవర్ధన్, బోయిని చంద్రయ్య, మేకల నారాయణ, పరమటినర్సింలు, బోయిని నరసింహులు, ప్యాట వెంకట్ రాములు,పడమటి మల్లయ్య, ప్యాట ఆనంద్, శ్రీశైలం మేకల రఘుపతి,మేకల ఆనందం,మేకల భీమయ్య, మేకల పాపయ్య,బేగరి మల్లేష్, పడమటి వెంకటయ్య, పడమటి రమేష్,తలారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసీ ధారాసింగ్ అధ్వర్యంలో ఇఫ్తార్ విందు



పెద్దేముల్ ఇఫ్తార్ విందుల్లో పాల్గోన్న జడ్పీటీసీ సభ్యుడు ధారాసింగ్.



ముస్లీం సోదరులకు పండ్లు తినబెట్టుతున్న దృశ్యం.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 26): నారాయణపేట, మక్తల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ, పెద్దేముల్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యుడు ధారాసింగ్ బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని కోట్ల మజీదుల్లో ముస్లీం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. రంజాన్ మాసం సందర్భంగా ధారాసింగ్ అధ్వర్యంలో సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. దీంతో ముస్లీం పోదరులు పెద్ద ఎత్తున వచ్చారు. అనంతరం ముస్లీం సోదరులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షలను విరమింప చేశారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లీం పెద్దలు నాయకులను సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రంజాన్ పండుగల్లో భాగంగా నిర్వహించే ఇఫ్తార్ విందులు మతసామరస్యతను చాటుతాయన్నారు.పండుగలను అందరం సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జితేందర్‌రెడ్డి, కోహీర్ రవి శంకర్, రాము నాయక్, దాసరి చిన్న నర్సిములు, దాసరి పెద్ద నర్సిములుతో పాటు తదితరులు పాల్గోన్నారు.

## బడంగ్పేట్‌లో ఆస్తి పన్ను బకాయి
# వడ్డీపై 90 శాతం తగ్గింపు

- సహా కాలంలో కార్పొరేషన్ ప్రజలందరూ బకాయి వడ్డీ పై తగ్గింపును సద్వినియోగం చేసుకోవాలి
- బడంగ్పేట్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి కోరారు



బాలాపూర్ మేజర్ న్యూస(మార్చి 26): తెలంగాణ రాష్ట్ర ఆదేశానుసారంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ జీవో 154 ప్రకారంగా బకాయి వడ్డీ పై 90 శాతం తగ్గింపును కార్పొరేషన్ ప్రజలందరూ సద్వినియోగం చేసుకో వాలని కమిషనర్ సరస్వతి కోరారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆస్తి పన్ను బకాయి వడ్డీపై ఈనెల 31వ తేదీ వరకు 10 శాతం మాత్రమే ఆస్తి పన్ను చెల్లించడానికి తెలంగాణ రాష్ట్ర ఆదేశానుసారంగా బడంగ్పేట్ కార్పొరేషన్ కమిషనర్ పి. సరస్వతి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఇది చివరి గొప్ప అవకాశాన్ని పట్టణ, గృహ, వాణిజ్య వినియోగదారులు ప్రజలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తక్షణమే ఆస్తి పన్ను చెల్లించాలని కమిషనర్ వెల్లడించారు. 2023-2024 మార్చి పేరుకుపోయిన ఆస్తి పన్ను బకాయి వడ్డీ పై 90 శాతం మాఫీ మిగిలిన 10 శాతం చెల్లించాలని అన్నారు. బడంగ్పేట్ యావత్ ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొగలరు.

# వికారాబాద్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడుగా నూలి బస్వరాజ్ పటేల్

- కార్యదర్శిగా పోలీస్ వెంకట్ రెడ్డి ఎంపిక



న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.బస్వరాజ్ పటేల్.



కార్యదర్శి పి.వెంకట్ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 26)ఃవికారాబాద్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా నూలి బస్వరాజ్ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కార్యవర్గానికి ఎన్నిక నిర్వహించగా జిల్లా న్యాయవాదులు అందరూ నూలి బస్వరాజ్ పటేల్ కు మద్దతు తెలిపి అధ్యక్షుడిగా ఎన్నిక చేశారు. అదేవిధంగా పోలీస్ వెంకట్ రెడ్డి ని కార్యదర్శిగా,మోహన్ రాథోడ్ ని కోశాధికారిగా,పరమేశ్ ని క్రీడలు మరియు సంస్కృత్య కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి శుక్లవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నూలి బస్వరాజ్ పటేల్ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన జిల్లా న్యాయవాదులందరికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా న్యాయవాదుల సమస్యలు పరిష్కరానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

# పెద్దమ్మ తల్లి ఆలయంలో అన్నదానం



అన్న ప్రసాద వితరణ చేసిన ఉమాదేవిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 26)ః
తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి పెద్దమ్మతల్లి ఆలయంలో కీర్తిశేషులు గోవింద్ గారి మాణిక్యం ధర్మపత్ని ఉమాదేవి కుమారుడి పెళ్లి రోజు పురస్కరించుకొని బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం తో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సమీప గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్న ప్రసాద వితరణ చేసిన వారిని ఘనంగా సన్మానించారు.

# ఆధ్యాత్మికత, భక్తిభావాలతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుంది

## మాడ్గుల ఈదమ్మ దేవాలయ తృతీయ వార్షికోత్సవ వేడుకల్లో టిపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 26): ఆధ్యాత్మికత, భక్తిభావాలతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ముఖ్య అధికారప్రతినిధి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీసింగ్ అన్నారు. సమాజహితాన్ని కాంక్షించి ప్రతి ఒక్కరు భక్తిభావాలు అలవర్చుకోవాలని ఆయన కోరారు. మాడ్గుల మండల కేంద్రంలోని ఈదమ్మ దేవాలయ తృతీయ వార్షికోత్సవ ఉత్సవాలకు బుధవారం ఠాగూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆలయకమిటి సభ్యులు, బాలాజీసింగ్ మిత్రమండలి నాయకులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన బాలాజీసింగ్‌ను ఆలయకమిటిసభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదమ్మ దేవాలయ అభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. అమ్మవారి ఉత్సవాలను, ఆలయ వార్షికోత్సవ వేడుకలను ప్రతియేటా క్రమం తప్పకుండ నిర్వహిస్తున్న ఆలయ కమిటి సభ్యులు, నాయకులను ఈ సందర్భంగా బాలాజీసింగ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు దేరంగుల కృష్ణ, వరికుప్పల రామకృష్ణ, గండికోట ఈశ్వర్, వరికుప్పల యాదయ్య, గండికోట నర్సింహ్మ, వరికుప్పల శ్రీకాంత్, లింగం తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మాడ్గుల మండల కేంద్రానికి చెందిన అన్నెపాక మహేష్ కుమారుడు రుద్రాన్ష్ జన్మదిన వేడుకలను మాల్ పట్టణంలోని సిరిపురం ఫంక్షన్ హాల్ నందు నిర్వహించగా ఠాగూర్ ఈ కార్యక్రమానికి హాజరై చిన్నారి బాలుడు రుద్రాన్ష్‌ను ఆశీర్వదించి అన్నెపాక మహేష్ దంపతులను అభినందించారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నేత మసున విష్ణునేత, అన్నెపాక జంగయ్య లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్, మైనారిటీ నాయకులు మక్బూల్, వివిధ పార్టీల నాయకులు, ఉద్యోగసంఘాల నాయకులు అన్నెపాక రామలింగం, శేఖర్, అన్నెపాక మహేష్,, వరికప్పల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# పేదలకు కేటాయించిన భూములు వారికే చెందాలి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 26) : ప్రభుత్వం పేదల కోసం కేటాయించిన భూములను వారికే చెందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మీడియాతో మాట్లాడుతూ జిల్లాలోని ఇబ్రాహింపట్నం మండల పరిధిలో నాగన్‌పల్లి గ్రామంలో గల సర్వే నంబరు 189, 203లో 577 మంది పేదలకు ప్రభుత్వం ఇండ్ల పట్టాలను మంజూరు చేసిందన్నారు. అయితే ఆ స్థలాలను తమ ఆదీనంలోనికి తీసుకోవాలని చూసిన రామోజి ఫిలిం సిటీ యాజమాన్యం పేదలకు మరొక చోట స్థలాలను కేటాయిస్తామని చెప్పి వారిని నమ్మించి మోసం చేసిందన్నారు. పేదలను వారికి కేటాయించిన భూముల మీదకు వెల్లకుండా పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అదేవిదంగా పేదలకు న్యాయం చేయాలని పోరాటం నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ నాయకులను అరెస్టు చేయడం శోచనీయమన్నారు. ప్రభుత్వం రామోజి ఫిలింసిటీ యాజమాన్యంతో చర్చలు జరిపి పేదల భూములను వారికే చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంతో కాలంగా తమ భూములు తమకే చెందుతాయని ఆశతో ఉన్న పేదలకు ఫిజికల్ ఫొజీషన్ చూపాలన్నారు. పేదల పక్షాన పోరాటం నిర్వహిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్యలను అరెస్టుచేయడం హేయమైన చర్యని, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఇంటి పన్ను అధికంగా పెరగడంతో మీర్‌పేట్ ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు

## బి ఆర్ ఎస్ మాజీ కార్పొరేటర్లు ఇంటి పన్ను తగ్గించాలని కమిషనర్‌కు వినతి



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 26): పక్కనే ఉన్న జి హెచ్ ఎం సి ఇంటి పన్నుల కన్నా మీర్పేట్ కార్పొరేషన్ ఇంటి పన్నులు అధికంగా ఉండడంతో ప్రజలందరూ ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారని బి ఆర్ ఎస్ మాజీ కార్పొరేటర్లు ఆపన్నులను వెంటనే తగ్గించాలని కమిషనర్ జ్ఞానేశ్వర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎం. జ్ఞానేశ్వర్ ని తాజా మాజీ కార్పొరేటర్లు సిద్దాల లార్డ్స్ బీరప్ప, ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ , దోమలపల్లి ధనలక్ష్మి రాజకుమార్, ఉయ్యాల నవీన్ గౌడ్ కలిసి కార్పొరేషన్ లో ఇటీవల పెంచిన అధికశాతం ఇంటి ట్యాక్స్ లను తగ్గించాలని, అదేవిధంగా గతంలో ఉన్న ఇంటి పన్నుల కంటే చాలా రేట్లు పెరిగాయాని ఆ ఇంటి పన్నులన్నీ తగ్గింపు చేయాలని వినిత్పత్రంలో సూచించారు. మీర్పేట్ మున్సిపల్ పక్కనున్నటువంటి జిహెచ్ఎంసి పరిధిలో బడంగ్పేట్ కార్పొరేషన్ కంటే మీర్పేట్ కార్పొరేషన్ లో అధికంగా ఇంటి ట్యాక్స్ ఉండడంతో ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. అధిక భారాన్ని మోయాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇక్కడనున్న ఇంటి ట్యా క్స్ లను తగ్గించే చర్యలు చేపట్టాలని కమిషనర్ జ్ఞానేశ్వర్ ని కోరారు. అదేవిధంగా ఇటీవల మాజీ మంత్రి ప్రస్తుత మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి చోరవతో ఇప్పటివరకు ఉన్న పాత బకాయిలకు విధించిన వడ్డీలో వన్ టైమ్ సెటిల్ మెంట్ స్కీంలో 90 శాతం మాఫీ ఇచ్చారన్నారు. ఇప్పటికే వడ్డీ చెల్లించిన వారికీ రాబోయే సంవత్సరం పన్నులో అడ్జెస్ట్ చేయడానికి ఆదేశాలను సి డి ఎం ఎ వారు మంగళవారం వెల్లడించారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపించిన సబితా ఇంద్రా రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల తరుపున తాజా మాజీ కార్పొరేటర్లు కృతజ్ఞతలు తెలిపారు. స్వంత గృహ నివాసితులకు ఊరట లభిస్తుందని తాజా మాజీ కార్పొరేటర్లు తెలిపారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు : వై అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 26):రంజాన్ మాసంలో ముస్లింలు ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మల్లాపూర్ లో మైనార్టీ నాయకుడు సయ్యద్ అఫ్జల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో అమరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ. రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో పవిత్రంగా ఉపవాసాలు ఉండి, ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటుతారన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ అహ్మద్ సాది, మాజీ వైస్ చైర్మన్ యూసుఫ్ పటేల్, బాలాపూర్ సిఐ సుధాకర్, ఎస్సై శ్రీనివాస్, అచన శ్రీనివాస్, రియాజ్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీని తిరుగులేని శక్తిగా తయారు చేసిన నాయకుడు బొక్క నర్సింహారెడ్డి

## బీజేపీ మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి

## మాజీ అధ్యక్షునికి కృతజ్ఞతలు, నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 26): రంగారెడ్డి జిల్లా పది సంవత్సరాలలో భారతీయ జనతాపార్టీని తిరుగులలేని శక్తిగా తయారు చేసిన నాయకుడు బొక్క నర్సింహరెడ్డి మండల బీజేపీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి అన్నారు. బుధవారం బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డిని కందుకూరు మండల బీజేపీ నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కృతజ్ఞతులు తెలిపారు ఈసందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో పార్టీకి ఎనలేని సేవలు చేసి, అగ్రస్థానంలో నిలిపిన నాయకుడు బీఎన్ఆర్ అని కొనియాడారు. కందుకూరు మండలం నుండి తన హయంలో రెండు పర్యాయాలుగా ఎంపీపీ రావడం నర్సింహరెడ్డి పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్ర బాధ్యతలు స్వీకరించి పార్టీని మరింత ముందుకు తీసుకెళ్ళాలని అంజిరెడ్డి అన్నారు.

★నూతన అధ్యక్షులు రాజ్ భూపాల్‌గౌడ్‌కు శుభాకాంక్షలు :- భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా రూరల్ నూతన అధ్యక్షులుగా నియమితులైనా పతంగి రాజ్ భూపాల్‌గౌడ్‌కు అంజిరెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పల్లె కృష్ణ గౌడ్, జిల్లా నాయకులు జిట్ట రాజేందర్‌రెడ్డి, పండల శ్రీనివాస్ గౌడ్, బొక్క సత్యానారాయణరెడ్డి, ఎగ్గిడి సత్తయ్య, మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ బక్క మల్లేష్, మండల నాయకులు కర్నాటి బాబు గౌడ్, అంబటి యాదగిరి, సురసాని భూమిరెడ్డి,ఎల్మటి అశోక్‌రెడ్డి, కృష్ణ గౌడ్, శ్రీశైలం నాయక్, రామకృష్ణ నవీన్, అంజనేయులు, పాండు, వెంకట్‌రెడ్డి, యువమోర్చ నాయకులు సామల దయాకర్‌రెడ్డి, కుమార్, రఘునందన్ ఉపసర్పంచ్ బండ శ్రీనివాస్, రాములు, నరేష్,తాళ్ల నరేందర్ పలు గ్రామాల బూత్ అధ్యక్షులు, నాయకులు పెద్దన పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో శరణ్య సంస్థ సేవలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 26): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో శరణ్య డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హ్యాజెల్ ట్రేడింగ్ సంస్థ ఎండీ తలుపుల ఆనంద్ మోహన్ సౌజన్యంతో యూవీ వాటర్ ఫిల్టర్ 70 లీటర్లు గంటకు కలిగిన దాన్ని ప్రారంభించారు. దీంతో 200 మంది పిల్లలకు శుద్ధి చేసినతాగునీటి సౌకర్యం కల్పించడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్ మేన దివ్య మాట్లాడుతూ.. వేసవి కాలంలో తాగునీటి సమస్య తీర్చినందుకు తనకెంతో తృప్తిని కలిగించిందన్నారు. అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ పూసాల సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి తమ వంతు సాయం చేస్తున్నందుకు ఉపాధ్యాయులు, పిల్లలు కలిసి పండగ వాతావరణం సృష్టించడం, పాఠశాల చరిత్రలో మైలు రాయి వంటిదన్నారు. ఈ ప్రారంభోత్సవానికి మేనకృష్ణ, గోరంట్ల శాస్త్రీ, పూసల పద్మ, సురేఖ, కృష్ణవేణి, తేజస్వి, శ్రీలత, మిత్రిల్, ఉపాధ్యాయులు సత్తమ్మ, మనోరమ, హనుమంతు, వెంకటమ్మ, కిరణ్ కుమార్, రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం సరైంది కాదు
- మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, మార్చి 26 (మేజర్‌న్యూస్): ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కొడంగల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆరోపించారు. రైతు బంధు, రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని, మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు రూ.2,500, ఆసరా పింఛన్‌ల పెంపు, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల్లో తులం బంగారం ఎక్కడా అని ప్రశ్నించారు. ఇటీవలే దౌల్తాబాద్ మండలంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేశారని బీఆర్ఎస్ నాయకులపై పోలీసుల అక్రమ కేసులు సరైంది కాదన్నారు. బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన కేసులను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. కొడంగల్ నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ప్రజలు తాగునీటి సమస్యతో ఎదుర్కొంటుండగా, మరో పక్క ఇటీవలే కురిసిన అకాల వర్షాలతో రైతుల పంటలు నష్టపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నార న్నారు. గత ప్రభుత్వ హాయంలో తాగునీటి సమస్య ఉండేది కాదని, ప్రస్తుతం తాగునీటి సమస్యతో ప్రజలు అల్లాడుతుంటే ప్రభుత్వం పట్టించు కోవడం లేదని ఆరోపించారు. హామీలను అమలు చేసేంత వరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరా టం చేస్తుందన్నారు. సమావేశంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, కోట్ల యాదగిరి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శేరినారాయణ రెడ్డి, మహేందర్ రెడ్డి, రమేశ్ బాబు, డాక్టర్ నవాజ్, నర్మదా కిష్టప్ప, రవీంద్రచారి, రాఘవేందర్‌రెడ్డి, శ్రావణ్, టీ.మల్లేశ్, ఎండీ.హకీమ్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులకు ఉగాధి సన్న భియ్యం వచ్చేసింది

- తగిన ఏర్పాట్లు చేస్తున్న అధికారులు



పెద్దేముల్ మండలంలో జనగాం రేషన్ షాప్‌కు వచ్చిన రేషన్ బియ్యం.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 26): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఏడాది ఉగాది నుండి సన్న భియ్యం పంపిణి చేయడానికి సిద్ధం అయింది.పెద్దేముల్ మండలంలోని 27 రేషన్ దుఖానాలకు, ఒక్కో దుణాణంకు 10 క్వింటాళ్ల సన్న బియ్యం చొప్పున ప్రభుత్వం పంపిణి చేయనుందని పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్ బుదవారం తెలియచేశారు.తెలుగు నూతన సంవత్సరం ఉగాధి రోజును కొత్త రేషన్ కార్డులకు పంపిణి చేయడమే ఆలస్యం అన్నారు.పెద్దేముల్ మండలంలోని 37 గ్రామ పంచాయతీలల్లో జనవరి 2025 నాటికి 12, 390 రేషన్ కార్డులు ఉండేవి. వారికి సుమారు 2.245 క్వింటాళ్ల బియ్యం పంపిని చేసేవారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజురు చేయడంతో ఈ నెల మార్చి నాటికి 13, 772 కార్డులు అయ్యాయి.అందుకు గాను 2, 6852 క్వింటాళ్ల బియ్యం పంపిణి చేయాల్సి ఉంది.అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పండుగ రోజు కొత్త రేషన్ కార్డు లభిదారులకు సన్న బియ్యం పంపిణి చేయవలసి ఉన్నందున ప్రతి రేషన్ దుఖాణంకు 10 క్వింటాళ్ల చొప్పున ప్రభుత్వం మంజురు చేసింది. దీంతో రెవెన్యూ అధికారులు పంపిణి చేసేందుకు అన్ని సిద్ధం చేయనున్నారు. పేదలకు ఇకనుండి సన్న బియ్యంతో అన్నం వండుకునే భాగ్యం కలుగనుంది.ఇప్పటి వరకు ప్రభుత్వం రేషన్ దుఖాణాలకు దొడ్డు బియ్యం పంపిణి చేయడం వల్ల కొంత మంది వాటిని విక్రయాలు చేసేది.దీంతో అట్టి బియ్యం ఇతర రాష్ట్రాలకు అక్రమంగా దళారులు తరలించేది.దీంతో అక్రమ దారులకు చెక్ పడనుంది. ఉగాది పండుగ రోజున అన్ని దుఖాణాల్లో సన్న బియ్యం పంపిణి చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలియచేశారు. గోపాల్‌పూర్, గాజీపూర్, మంబాపూర్ రేషన్ దుఖాణాల డీలర్‌లు లేకపోవడంతో పక్క గ్రామాల డీలర్‌ల ద్వార బియ్యం పంపిని చేయడం జరుగుతుందని తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్ తెలియచేశారు.

## స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కోసం

# చట్ట సాధనకై దశల వారీగా ఉద్యమం

- రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం చేయాలి
- గుండాల్ గ్రామంలో సంతకాల సేకరణ
- ఎన్‌పిఆర్‌డి జిల్లా అధ్యక్షులు జె. దశరథ్



సంతకాల సేకరణ చేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 26)ః తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, మండల పరిషత్, జిల్లా పరిషత్లలో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి వీలుగా ప్రత్యేక చట్టం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదికఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షుడు జె.దశరథ్ మండల ఉపాధ్యక్షులు కోళ్ల గోపాల్ లు డిమాండ్ చేశారు. బుధవారం దోమ మండలపరిధిలో లోని గుండాల్ గ్రామంలో స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 1నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న లక్ష సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా గుండాల్ గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ డిసెబుల్డ్ స్టడీస్ రిపోర్ట్ ప్రకారం 43.02 లక్షల మంది (రాష్ట్ర జనాభాలో 12.02 శాతం) వికలాంగులున్నారు.రాష్ట్రంలో 2024 డిసెంబర్ నాటికి 12769 గ్రామ పంచాయతీలు, 130 మున్సిపాలిటీలు, 13 మున్సిపల్ కార్పొరేషన్స్, 540 మండల పరిషత్లు,32 జిల్లా పరిషత్లు ఉన్నవి. ఇప్పటికే రాజస్థాన్, చత్తీస్గడ్ రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి ప్రత్యేక చట్టాలు చేసి అమలు చేస్తున్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ హామీ ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున పంచాయతీ రాజ్ చట్టానికి మరియు మున్సిపల్ చట్టానికి సవరణలు చేసి,ఇద్దరు వికలాంగులను నామినేట్ చేసేందుకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018,తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019లలో సవరణలు చేసి, ప్రత్యేక చట్టం చేసి వికలాంగులకు అవకాశాలు కల్పించాలని కోరుతున్నాము. స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేస్తే గ్రామ పంచాయతీలలో 25,538 మందికి, మున్సిపాలిటీలలో 260 మందికి, మున్సిపల్ కార్పొరేషన్లలో 26 మందికి,మండల ప్రజా పరిషత్ లలో 1080 మందికి, జిల్లా పరిషత్లలో 64 మందికి రాజకీయ అవకాశాలు వస్తాయి.రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 26,968 మందిని నామినేటెడ్ చేయడానికి అవకాశం ఉంది.కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల్లో వికలాంగులకు(నామినేట్ ) ప్రతినిత్యం కల్పిస్తూ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేసి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం కూడా స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేస్తామని ప్రకటించడం జరిగిందని అన్నారు.2025 మార్చి 1 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంతకాల సేకరణ ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దోమ మండల ఉపాధ్యక్షులు కోళ్ల గోపాల్ ఎం కృష్ణయ్య, టి లక్ష్మి, ఎం సుశీల,టి సునీత. శ్రీనివాస్. పార్వతమ్మ. జంగయ్య,గోపాల్,దస్తమ్మ,అంజలయ్య,అనురాధ, చంద్రయ్య, డి పద్మమ్మ, సావిత్రి,అమృత తదితరులు పాల్గొన్నారు.

# రవి నాయక్‌కు డాక్టరేట్ పురస్కారం



డాక్టరేట్ పురస్కారం అందుకుంటున్న వెంకటపూర్ తాండా వాసి రవి నాయక్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 26)ః సామాజిక సేవ రంగంలో చేసిన సేవలను గుర్తించి వికారాబాద్ జిల్లా, వెంకటపూర్ తాండకు చెందిన జాటోవాత్ రవి నాయక్‌కు భారత్ గౌరవ్ రత్న శ్రీ సమాన్ అవార్డు వరించింది. ఈ నెల 22న ఢిల్లీలో ఇండియా యూనివర్సిటీస్ జాయింట్ సెక్రెటరీ, పోలీస్ అధికారి కిరణ్ సేధి, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా సీఈవో అనిక బజాజ్, డబ్ల్యూ. హెచ్.సి.పి ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రోహిణి, మధ్యప్రదేశ్ లోక్ సభ అధ్యక్షుడు సోమిత్రి ఖాన్‌ల చేతుల మీదుగా రవి నాయక్ డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ గ్రహిత రవి నాయక్ మాట్లా డుతూ... సోషల్ సర్వీస్‌తో పాటు హ్యూమన్ రైట్స్ సంస్థలో తాను చేసిన సేవలను గుర్తించి భారత్ గౌరవ్ రత్న శ్రీ సమాన్ అవార్డు కౌన్సిల్ సంస్థ గౌరవ డాక్టరేట్ ను ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పురస్కారం మరింత సోషల్ సర్వీస్ చేసే విధంగా ఉత్తేజ పర్చడం జరిగిందన్నారు.

# ఉపాధి హామి పనులపై సమీక్ష సమావేశం



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 26)ః దోమ మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో మధ్యాహ్నం వారాంతపు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపిడిఓ గ్యామా సమీకృత ఉపాధి హామీ పథకంలో వివిధ గ్రామపంచాయతీలలో జరుగుచున్న పనులపై, 100 రోజుల పనులు కల్పించాడం, కొత్తగా ఇండ్లు నిర్మించుకున్న వారికి నూతన మరుగుదొడ్లు నిర్మించిన వారికి కొత్త ప్రతిపాదనలు మంజూరికై పంపాలని అవసరం ఉందని ఫీల్డ్ అసిస్టెంట్లు, సాంకేతిక సహాయకులకు,పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేశారు, వేసవి త్రాగు నీటి ఎద్దడి సమస్యలు ఏర్పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, పంచాయతీ కార్యదర్శులకు, ప్రత్యేక అధికారులకు సూచనలు చేశారు. గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేయాలని తెలిపారు ఇందిరమ్మ ఇండ్లు పైలట్ గ్రామాల్లో నిర్మాణాలు త్వరితి గతిన లబ్ధిదారులను ప్రోత్సహించాలని పంచాయితీ కార్యదర్శులకు ఎంపిడిఓ గ్యామా ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక సహాయకులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటాం

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 26)ఃకార్యకర్తల కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్‌లో బాల్ రాజ్ కాంగ్రెస్ కార్యకర్త అనారోగ్యంతో మరణించడంతో స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తను అందుబాటులో లేకపోవడంతో కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్‌తో భదిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.5వెలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపత్కాలంలో ఉన్న కార్యకర్తలు ఆదుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చంద్రభూపాల్ రావు, నాయకులు బాలకృష్ణ, సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

# ఔషాపూర్‌లో కొత్త పోస్టాఫీసు ప్రారంభం

● ప్రజా హితమే నా లక్ష్యమంటూ స్పష్టంచేసిన : బీజేపీ నేత ఏనుగు సుదర్శన్ రెడ్డి

ఘట్కేసర్, మేజర్ న్యూస్ (మార్చి 26)ః మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ నేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి మంగళవారం స్వగ్రామమైన ఔషాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పోస్టాఫీసును ఘనంగా ప్రారంభించారు. మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి, ఘట్కేసర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పావని జంగయ్య యాదవ్ ఈ కార్యక్రమంలో అతనితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,"దాదాపు రెండు సంవత్సరాలుగా ఈ పోస్టాఫీసు ఏర్పాటుకు నేను చేసిన ప్రయత్నాలను నిలువరించేందుకు పలువురు వివిధ రూపాల్లో కుట్రలు చేసినా, ప్రజా ప్రయోజనాల కోసం ఎదురెళ్లాను. ఎంతో ముందే ప్రారంభమవాల్సిన ఈ కార్యం ఇప్పటికైనా నెరవేరడం సంతోషంగా ఉంది. ప్రజలకు మేలు చేసే అంశాల్లో ఎన్ని అడ్డంకులు వచ్చినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు," అని పేర్కొన్నారు.అలాగే, వైఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఇప్పటికే కొర్రెముల, ఏదులాబాద్ గ్రామాల్లో ఆడపిల్లల భవిష్యత్తును భద్రంగా తీర్చిదిద్దే సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను సొంత ఖర్చులతో ప్రారం భించినట్లు వెల్లడించారు. అదే తరహాలో ఔషాపూర్‌లో అర్హత ఉన్న ప్రతి బాలికకు పోస్టాఫీస్ ఖాతా ప్రారంభించనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సుపరిండెంట్ సుబ్రమణ్యం, డిప్యూటీ సుపరిండెంట్ శ్రీనివాస్, అసిస్టెంట్ సుపరిండెంట్ వెంకన్న, పోస్టుమాస్టర్ శ్రీశైలం సుధాకర్ రెడ్డి, యోషన్ ఎఎస్పీ విష్ణు జ్యోతి, మాజీ సర్పంచ్ రమేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# మెను ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలి...

● ప్రతి బుదవారం - శక్ర వారం గురుకుల పాఠశాలలను విజిట్ ● పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్



పెద్దేముల్ మండల మంబాపూర్ జ్యోతిబాబు పులే గురుకుల పాఠశాలల్లో భోజనంను పరిశీలిస్తున్న తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్.

పెద్దేముల్, మేజర్ న్యూస్(మార్చి 26)ఃమెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందచేయాలని పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్ అన్నారు. బుధవారం పెద్దేముల్ మండల మంబాపూర్ శివారు లో ఉన్న మహాత్మా జ్యోతిబాబు పూలే గురుకుల పాఠశాలను తనికి చేశారు. పాఠశాలల్లో ఎంద మంది విద్యార్థులు ఉన్నారు, ఇంటర్ పరీక్షలు ఎంత మంది రాశాలు , పదవ తరగతి పరీక్షలు ఎంత మంది రాస్తున్నారని ప్రిన్సిఫాల్ పియూస్ పాండేను అడిగి తెలసుకున్నారు. ఈ రోజు ఎంత మంది విద్యార్థులు ఉన్నారని ప్రశ్నించగా 382 మంది విద్యార్థులు ఉన్నట్లు ప్రిన్సిఫాల్ తెలియచేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులకు మెను ప్రకారం భోజనం పెట్టాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, కిషన్ షెడ్‌ను ప్రతి నిత్యం శుభ్రం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సాయంత్రం, ఉదయం నాణ్యమైన భోజనం ఇవ్వాలన్నారు. మెను ప్రకారం భోజనం అందటం లేదని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం లేదని ఏలాంటి పిర్యాదులు వచ్చిన జిల్లా కలెక్టర్‌కు సమాచారం అందచేయడం జరుగుతుందన్నారు.ప్రతి బుదవారం, శుక్రవారం మండలంలోని గురుకుల పాఠశాలలను విజిట్ చేయడం జరుగుతుందని తెలియచేశారు.మారేపల్లి కస్తూరిభా గాంధీ గురుకుల పాఠశాలను, గోట్లపల్లి మోడల్ పాఠశాలను మండల ఎంపీడీఓ, ఎంఈఓలు తనికీలు చేయడం జరుగుతుందన్నారు.

# యాసంగి ధాన్యం సేకరణను సమర్థవంతంగా నిర్వహించాలి

★ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 26)ః యాసంగి ధాన్యం సేకరణను విజయవంతంగా నిర్వహించేందుకు రైతులకు తగిన అవగాహన కల్పించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమిక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. వరి ధాన్యాన్ని తడి, తాలు, దుమ్ము లేకుండా శుభ్రంగా తయారు చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, దీని కోసం రైతులకు ముందస్తుగా మార్గదర్శకాలు ఇవ్వాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సమిక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి చంద్రకళ, సివిల్ సప్లయ్ శాఖ మేనేజర్ సుగుణ బాయి, కో-ఆపరేటివ్ శాఖ ప్రతినిధులు, రైస్ మిల్లులు యజమానులు, సొసైటీ చైర్మన్లు, ధాన్యం సేకరణ కేంద్రాల ఇంచార్జీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ:వరి కోత సమయంలో నూర్పిడి యంత్రాల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు.ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల మధ్య సమన్వయం ఉంటే ధాన్యం సేకరణ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తిచేయవచ్చని వివరించారు.ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవాంతరాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# పది పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్ వెంకటేష్‌ప్రసాద్...

● ఏడుగురు విద్యార్థులు గైరాజర్: ఎంఈఓ నర్సింగ్‌రావు




పెద్దేముల్ మండల మంబాపూర్ పరీక్ష కేంద్రంను పరిశీలిస్తున్న తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 26):నాలుగవ రోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాతంగా జరిగాయి. బుదవారం పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్ పెద్దేముల్ మండల మంబాపూర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. మంబాపూర్ సెంటర్‌లో 174 మంది విద్యార్థులకు ఇద్దరు విద్యార్థులు గైరాజర్ కాగ 172 మంది పరీక్షకు హజరైనట్లు తెలియచేశారు. పరీక్ష సమయంలో ఇతర వారు ఎవరిని లోనికి అనుమతించరాదని, స్టాఫ్, సిబ్బంది సరైన సమయానికి వచ్చేల చుడాలని ఎమ్మోర్వో తెలియచేశారు. ప్రస్తుతం పరీక్షలు ప్రశాతంగా జరుగుతుందన్నారు. పరీక్ష సెంటర్ వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పరీసరాల్లో 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందని , చుట్టు పక్కల ఉన్న జీరాన్స్ సెంటర్‌లను మూయిచడం జరిగిందని పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలియచేశారు.పెద్దేముల్ మండలంలోని మూడు సెంటర్‌లల్లో మొత్తం 532 మందికి ఏడుగురు గైరాజర్ అయినట్లు ఎంఈఓ నర్సింగ్‌రావు తెలియచేశారు. విద్యార్థులకు తాగునీటితో పాటు అన్ని వసతులు కల్పించడం జరిగిందన్నారు. పదో తరగతి పరీక్షలు సీసీ కెమెరాల ఆదీనంలో కొనసాగినట్లు అధికారులు తెలియచేశారు. విద్యార్థులకు తాగునీటితో పాటు వైద్య సేవలు కూడ అందుబాటుల్లో ఉంచడం జరిగిందన్నారు.

# మెట్లకుంటలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర వీధి నాటకం

బొంరాస్‌పేట్, మార్చి 26 (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్ మండలంలోని మెట్లకుంట గ్రామంలో గత రెండు రోజులుగా శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర వీధి నాటకం కొనసాగుతోంది. మంగళవారం భూదేవి భూభారం మోయలేనని విష్ణుమూర్తితో మొరపెట్టుకోవడం ఆకట్టుకుంది. ఈ నెల 28న బ్రహ్మంగారు బనగానపల్లిలో అచ్చమ్మ దగ్గర గోవులు మేపడం, కాలజ్ఞానం రాయడం, అచ్చమ్మకు బనగానేపల్లి నవాబుకు కాలజ్ఞానం బోధించడం, కాపుల కంది మల్లారెడ్డి ప్రవేశం, పోలేరమ్మ జాతరలో బ్రహ్మంగారు పోలేరమ్మతో నిప్పు తెప్పించుట, అది చూసి ప్రజలు అశ్చర్యపోవడం, శివకోటయ్య ప్రమదాంబ గర్భమున గోవిందమ్మ జన్మించడం, గోవిందమ్మ పెద్దదై ఉద్యానవనంలో ఆటలాడటాన్ని పాత్రధారులు ప్రదర్శించనునున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 30న తిమ్మారెడ్డి మరణించడం, బ్రహ్మంగారు తిరిగి బతికించడం, కాలజ్ఞానం బోధించడం, ఎరుకలసాని రూపం ధరించడం, గోవిందమ్మను వివాహమడటం, తల్లిదండ్రులు సాగనంపుట, సిద్దయ్య బ్రహ్మంగారి వద్దకు చేరడం, సిద్దయ్యకు ఉపదేశం ఇవ్వడం, గోవిందమ్మ పోతులూరి సిద్దయ్యను వెడల గొట్టేందుకు ప్రయత్నించడం, బ్రహ్మంగారు మందలించడం, సిద్దయ్య బ్రహ్మంగారి దగ్గర శిశ్వరీకం చేయడం, 1న పీరుసాబ్ కడప నవాబుకు ఫిర్యా చేయడం, నవాబుకు సిద్దయ్య సలాం చేయమనడం, గుండు పగలగొట్టడం, నవాబుకు కాలజ్ఞానం బోధించడం, కక్కయ్యకు జ్ఞాన బోధ చేయడం, పోశమ్మను మరల బ్రతికించడం, సిద్దయ్య దేశాటనము చేయడం, కమ్మరి నారాయణ గర్వమరుట పుష్పగురి బ్రహ్మణుడి కుష్టువ్యాధి తొలగించడం, ఆగ్రహారంలో బ్రహ్మణులకు కాలజ్ఞానం బోధించడం, సిద్దయ్యను పూలకు పొమ్మనుట, బ్రహ్మంగారు సమాధిలోకి పోవడం, సిద్దయ్య దుఖమును చూడలేక సమాధి నుంచి బ్రహ్మంగారు బయటకు వచ్చి దర్శనం ఇవ్వడం వీధి నాటకంలో ప్రదర్శించడం జరుగుతుందని నాటకోపాధ్యాయులు మాజీ సర్పంచ్ నారాయణ, రాములు తెలిపారు.

# ఉప తాహసిల్దార్‌ను కలిసిన దోమ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 26)ః పరిగి మండల నూతన బాధ్యతలు తీసుకున్న డిప్యూటీ ఉప తాహసిల్దార్ అనిల్ నిబుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సాలెటి వెంకటయ్య దోమ మండల ఉపాధ్యక్షులు బొంపల్లి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి దోర్నాలపల్లి శ్రీనివాస్, మంచన్ పల్లి శ్రీనివాస్ ఉపాధ్యాయులు, వెంకటయ్య, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గుంతలమయమైన రోడ్డును పూడ్చిన జిల్లా కార్యదర్శి మానయ్య యాదవ్



గుంతలను పూడ్చుతున్న దృశ్యం

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 26)ః మోమిన్ పేట నుండి వికారాబాద్ వెళ్లే రోడ్డులో కార్తికేయ సమీపంలో రోడ్డు గుంతల మయం కావడంతో సుమారు 10 యాక్సిడెంట్లు కావడంతో ఆరు మంది దుర్మరణం పాలు కావడం వల్ల అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మానయ్య యాదవ్ బుధవారం ఆర్ అండ్ బి ఏఈ సుస్మిత కు రోడ్డు యాక్సిడెంట్ విషయంలను దృష్టికి తీసుకెళ్లి వెంటనే ప్యాచ్ వర్కును పూర్తి చేయాలని చెప్పి తే ఒక గ్యాంగ్ మాన్ ను పంపిన్ చారు. దీంతో ఇలాంటి ప్రమాదాలు మళ్లీ పునరావృత్తం కాకుండా ఉంటాయని దృఢ నిక్షయముతో ప్యాచ్ వర్క్ లను పూర్తి చేయించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సీఐ జి వెంకట్ పరిశీలించి కాంగ్రెస్ నాయకున్ని అభినందించారు. ఇలాంటి నిస్వార్థ నాయకులను ఉంటే సమాజానికి కొంతైనా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పాండు యాదవ్ ఎల్చాల్ గ్రామానికి చెందిన మానేయ యాదవ్ గ్యాంగ్ మెన్ చంటి తదితరులు ఉన్నారు.

# వాఘ్ బక్రీ ఫౌండేషన్ సహకారంతో అక్షయపాత్ర సేవలు మరింత విస్తృతం

**–బ్రాండ్ అంబాసిడర్ సుమ కనకాల, అక్షయ పాత్ర ఫౌండేషన్ ప్రాంతీయ అధ్యక్షుడు సత్య గౌర చంద్రదాస్‌లు**




గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 26): వాఘ్ బక్రీ ఫౌండేషన్ సహకారంతో అక్షయపాత్ర సేవలు మరింత విస్తృతం చేయడం జరుగుతుందని తెలుగు టెలివిజన్ ప్రముఖురాలు, బ్రాండ్ అంబాసిడర్ సుమ కనకాల, అక్షయ పాత్ర ఫౌండేషన్ ప్రాంతీయ అధ్యక్షుడు సత్య గౌర చంద్రదాస్‌లు అన్నారు. బుధవారం వాఘ్ బక్ర్ ఫౌండేషన్ ప్రత్యేకంగా తయారుచేసిన తొమ్మిది డెలివరీ వాహనాలను అక్షయపాత్ర ఫౌండేషన్‌కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ వాహనాల ద్వారా హైదరాబాద్, నెల్లూరు ప్రాంతాల్లో 205 కుపైగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 10,500 మంది పిల్లలకు భోజనాన్ని సమయానికి అందించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ముందుకు వచ్చిన వాఘ్ బక్రీ టీ గ్రూప్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రత్యేక వాహనాలు తాజాదనాన్ని, భద్రతను కాపాడే టెంపరేచర్, కంట్రోల్డ్ సౌకర్యంతో రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం వాఘ్ బక్రీ టీ గ్రూప్ సీఈఓ సంజయ్ సంగల్ మాట్లాడుతూ.. అక్షయ పాత్ర ఫౌండేషన్ భాగస్వామ్యంతో వేలాది మంది విద్యార్థులకు మద్దతు అందించగలగడం తమ అదృష్టమన్నారు. ఈ కార్యక్రమం సమాజానికి తిరిగి ఇవ్వాలనే కట్టుబాటును ప్రతిబింబిస్తుందన్నారు. పిల్లలకు గుణాత్మక విద్యతో పాటు సరైన పోషకాహారం అందించడానికి తమ సహాయాన్ని అందించగలగడం తమకు గర్వ కారణమన్నారు. ఈ కార్యక్రమంలో వాఘ్ బక్ర్ టీ గ్రూప్ సీఈఓ సంజయ్‌సింగ్, సీనియర్ ఉపాధ్యక్షులు యోగేష్ శిండే, దక్షిణ విభాగం అధిపతి పీవీ సురేష్, కార్పొరేట్ సామాజిక బాధ్యతా విభాగం అధిపతి అజయ్ సిసిలియా, అక్షయ పాత్ర ఫౌండేషన్ ఉపాధ్యక్షులు యాగ్నేశ్వర్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# కసిరెడ్డికి క్యాబినెట్‌లో స్థానం కల్పించాలి

**–జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎగిరిశెట్టి సత్యం**



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 26) ప్రజల సంక్షేమం అభివృద్ధి కాంక్షిస్తూ నిస్వార్ధంగా నిరంతరం ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి క్యాబినెట్ లో స్థానం కల్పించాలని శెట్టిపల్లి గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎగిరిశెట్టి సత్యం కోరారు. బుధవారం మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న ఆయనకు మంత్రి పదవి ఇస్తే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. త్వరలో రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ చేపట్టేందుకు కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని చెప్పారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా, ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతూ అభివృద్ధిని కాంక్షించే కసిరెడ్డి ని సీనియర్ ప్రజా ప్రతినిధుల జాబితాలో మంత్రి పదవి ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. విద్యాసంస్థలు నెలకొల్పి ఎందరో పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. విద్యా శాఖపై, విద్యపై అపూర్వ అనుభవం ఉన్న విద్యావంతుడైన ఆయనకు విద్యాశాఖ మంత్రి పదవి కేటాయిస్తే రాష్ట్రంలో నిరుపేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించేందుకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం కసిరెడ్డికి విద్యాశాఖ మంత్రి కేటాయించి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని కాంగ్రెస్ అధిష్టానానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సత్యం విజ్ఞప్తి చేశారు.

# మరమ్మతులోనున్న స్కూల్లో రాత్రిపూట గంజాయికి అడ్డాగా మారింది

▶▶ లేనిన్ నగర్ ప్రైమరీ స్కూల్ నుండి ఉన్నత పాఠశాల మరమ్మతుల్లో అసంపూర్తి..

▶▶ పోలీస్ సిబ్బంది ఉన్నతాధికారుల నిఘా ఉండాలని స్థానికులు కోరారు.

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 26): మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ మాజీ కార్పొరేటర్లు పలువురు స్థానికులతో కలిసి స్కూల్ ను సందర్శించి మరమ్మత్తులో ఉన్న ప్రైమరీ స్కూల్ అసంపూర్తిగా ఆగిపోయి ఉండడంతో రాత్రిపూట గంజాయికి అండగా మారిందని అన్నారు. మహేశ్వర నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లెనిన్ నగర్ లో ఉన్నటువంటి ప్రభుత్వ అప్పరి ప్రైమరీ స్కూల్ ఉండేది, గత రెండు సంవత్సరాల క్రితం తొలగించడంతో గత ప్రభుత్వంలోనున్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్ర రెడ్డి మేఘ కన్స్ట్రక్షన్ కంపెనీలకు నూతన బిల్డింగ్ కొరకు మూడు కోట్లుతో ఆరంభమైన నేటికీ అసంపూర్తిగా ఉండడంతో ఇట్టి ప్రైమరీ నుండి ఉన్నత పాఠశాల చేద్దామని పాత స్కూల్ నీ తొలగించడం జరిగిందన్నారు. ఆనాటికి అప్పరీ ప్రైమర్ స్కూల్లో 400 వందల మంది విద్యార్థులు చదువుకునేవారు. కానీ ఆ పిల్లలు అక్కడ ఇక్కడ వెళ్లిపోవడం ప్రభుత్వ పాఠశాలలో కొంతమంది వేరే వేరే ప్రవేట్ పాఠశాలలోకి వెళ్లారు. గంజాయిలకి బానిసైన కొంతమంది రాత్రిపూట పాఠశాల కన్స్ట్రక్షన్లో ఉండడంతో రాత్రిపూట గంజాయిలు తాగుతూ, తాగుబోతులకు అడ్డగా మారుతుందన్నారు. అదేవిధంగా ఇక్కడ రాత్రిపూట అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనీ చుట్టుపక్కల స్థానికులు వెల్లడించారనీ తెలిపారు. లెనిన్ నగర్ ప్రాంతం జీవన ఉపాధి కోసం దూరంలో పనిచేసి రాత్రిపూట తొమ్మిది పది గంటలకు మహిళలు బస్టాప్ లో దిగితే ఇట్టి స్కూల్లో తాగుబోతులు గంజాయి గాళ్లుతో మహిళలకి రక్షణ లేకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఇంకో దురదృష్టం ఏమిటంటే లెనిన్ నగర్ ప్రాంతంలో నివసిస్తున్న పేద కుటుంబంలో ఆడపిల్లలు ఉన్న వాళ్లు రెండు మూడు కిలోమీటర్లు జిల్లెల్ గూడ, బడంగ్పేట్ నడుచుకుంటూ వెళ్లి చదువుకుంటున్నారు. నడుచుకుంటూ వెళ్లే క్రమంలో గంజాయి మత్తులో



ఉన్న దూడంగులు అట్టి ఆడపిల్లలను మోసం చేస్తూ వారిని ట్రాప్ లో పడేసి చిన్నత్తనంలోనే చిదివీవేస్తున్నారు. ఇంతటి ఘోరం జరుగుతున్న కూడ ప్రభుత్వం ఇట్టి స్కూల్ ని పట్టించుకోకపోవడం సమంజసం కాదని అన్నారు. ఇక్కడ పోలీస్ సిబ్బంది ఉన్నతాధికారులు నిఘా ఉండేటట్లు చూడాలని కోరారు. ఈ సంవత్సరం లో కూడ ఇట్టి స్కూల్ ని నిర్మించి అందుబాటులోకి తెస్తారా లేదో తెలియదన్నారు. కానీ అసెంబ్లీ సమావేశంలో మాత్రం ప్రభుత్వ బడులను ఎన్నో నిర్మించామని ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఇలా ప్రజలదనాన్ని దుర్వినిగం చేసే బదులు ఇలాంటి స్కూల్లను గుర్తించి అసంపూర్తిగా ఉన్న స్కూలు ను పూర్తి చేస్తే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ స్థానిక తాజా మాజీ కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, నీల రవి నాయక్, చెవ్వ శ్రావణ్ కుమార్, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, ధరంకార్ కిషోర్, బిజెపి పార్టీ, జిల్లా మండల నాయకులు తిరుపతి రెడ్డి, శ్రీను నాయక్, రాజేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, దాసు శ్రీనివాస్ గుప్తా ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత బెట్టింగ్‌లతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

**–బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 26): యువత బెట్టింగ్‌లకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... యువత బెట్టింగ్ వ్యసనానికి గురవుతుండడం ఆందోళన కలిగిస్తుందన్నారు. లోన్‌యాప్‌ల కారణంగా ఎంతో మంది యువత అప్పుల పాలయ్యారని ఆవేధన వ్యక్తం చేశారు. అప్పుల కారణంగా ఇటీవల యువత ఆత్మహత్యలకు పాల్పడుతుండటం బాధ కలిగిస్తుందన్నారు. క్రికెట్ బెట్టింగ్ జోలికి యువత వెళ్లోద్దని, ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లను ప్రభుత్వం నిషేదించిందన్నారు. ప్రభుత్వం ఐపీఎల్ నడుస్తుండటంతో యువత బెట్టింగ్‌లపై మొగ్గు చూపే అవకాశం ఉంటుందన్నారు. బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. యువత అప్రమత్తంగా ఉండాలని, బెట్టింగ్ వ్యసనానికి లోనై జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు.

# అప్సర కేసు నిందితులకు యావజ్జీవ కారాగారం



శంషాబాద్ మేజర్ న్యూస్ (మార్చ్ 26) : గతంలో 2023లో శంషాబాద్లో సంచలనం సృష్టించిన అప్సర కేసు నిందితుడికి యవజీవ ఖైదు విధిం చింది ఎల్బీ నగర్ సెషన్స్ కోర్టు. ప్రియురాలు అప్సర హత్య కేసులో పూజారి వెంకట సాయి సూర్య కృష్ణకు జీవిత ఖైదు సాక్ష్యాలను తారుమారు చేసినందుకు జీవిత ఖైదుతో పాటు 7 ఏళ్ల జైలు శిక్ష సరూర్ నగర్ లో అప్సర అనే యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి వివాహేతర సంబంధం పెట్టుకున్న వెంకట సాయి సూర్య కృష్ణ పెళ్లి చేసుకోమని అడగడంతో 2023లో అప్సరను కారులో తీసుకెళ్లి హత్య చేసి సెప్టిక్ ట్యాంక్‌లో మృతదేహాన్ని పూడ్చిన పూజారి వెంకట సాయి సూర్య కృష్ణకు జీవిత ఖైదు విధించింది కోర్టు అప్సర కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## చందనవెల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు స్పీకర్‌కు ఆహ్వానం - పామెన భీమ్ భరత్



షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 26 ) :షాబాద్ మండలం చందన వెల్కి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేయాలని తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గౌరవనీయులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ని చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ భీమ్ భరత్ ఆధ్వర్యంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో ఘనంగా సత్కరించి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి చందన వెల్కి గ్రామస్తులు ఆహ్వానించారు ....మరియు వీరితో పాటుగా పాల్గొన్న చేవెళ్ళ స్వామి , బాల కృష్ణ ,నరేష్ , ప్రవీణ్ ,మల్లేష్ ,వెంకటేష్ , శ్రీహరి , వెంకటయ్య ,మల్లేష్ , శ్రీకాంత్ , కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి

**సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**



శంకరపల్లి మేజర్ న్యూస్ (మార్చు 26) రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. బుధవారం రోజున శంకర్పల్లిలోని స్థానిక అతిథి గృహంలో మండల నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కొండకల్ తండాలో సర్వేనెంబర్ 392లో 217 ప్రభుత్వ భూమిని అపర్ణ డెవలపర్స్ యజమాన్యం ఆక్రమించిందని అన్నారు. ఈ సర్వే నెంబర్ను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చాలని అన్నారు. సర్వేనెంబర్ 363, 369, 377, 391 లలో గల భూమిపై గిరిజనలు అనేక సంవత్సరాల నుండి ఆధారపడి బతుకుతున్నారని, ఈ భూమిని విక్రమ్ రెడ్డి, అపర్ణ డెవలపర్స్ యజమాన్యం దురాక్రమం చేస్తున్నారని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండదండలతోనే వారు భూములను కాజేయాలని చూస్తున్నారని అన్నారు. వెంటనే ఆ భూమిని గిరిజనులకు అప్పగించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మల్లేష్, శ్రీనివాస్, రాములు, ఎల్లారెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను ప్రజలంతా కలిసిమెలిసి సోదరాభావంతో జరుపుకోవాలి

★ పీస్‌కమిటి సమావేశంలో కడ్తాల్ సి.ఐ శివప్రసాద్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 26): రంజాన్, ఉగాది పండుగలను పురస్కరించుకొని కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో పీస్‌కమిటి సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మాముదిరాజ్, హిందూ, ముస్లీం మతాలకు చెందిన పలువురు నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఈ మాసాంతంలో వచ్చే ఉగాది, రంజాన్ పండుగలను కులమతాలకు అతీతంగా ప్రజలంతా కలిసిమెలిసి సోదరాభావంతో జరుపుకోవాలని కోరారు. మతసామరస్యానికి ప్రతీక అయిన పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకొని ప్రజలందరు పోలీసుశాఖకు సహకరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పీస్ కమిటి సభ్యులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, హిందూ, ముస్లీం, మైనార్టీ సంఘాల నేతలు మహ్మద్ జాను, జహంగీర్‌అలీ, ఆనంద్, తులసీరాంనాయక్ పాల్గొన్నారు.

# రబీ సీజన్ కోసం జిల్లాలో 128 వరి కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు

● రైతులకు ఇబ్బంది లేకుండా వరి ధాన్యం కోనుగోలు చేపట్టాలి ● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్ (మార్చి 26)ః రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 2024-25 రబి సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నందు రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రబీలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. రబీ వరి కొనుగోలు ప్రణాళిక ప్రకారం ముందస్తు చర్యలు తీసుకోవాలని, మిల్లులకు తేమ లేకుండ నాణ్యమైన వరి ధాన్యాన్ని తరలించే విధంగా రైతులు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరి పై ఉందని అన్నారు. జిల్లా లో 128 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ,ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ధరలు, తేమశాతం తదితర వివరాలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రం దగ్గర క్లీనింగ్ మిషన్, తేమ శాతం కొలిచే పరికరాలు, త్రాగునీరు ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు. గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఎ ఇ ఓ లు ఇచ్చే టోకెన్ల ప్రకారము రైతులు వారి వరిదాన్యం తీసుకురావాలని, జిల్లాలో లక్ష మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, మద్దత్తు ధర ఎ గ్రేడ్ -2320/- లు, మరియు సన్న రకానికి అదనంగా క్వింటాళు కు రు. 500/-లు బోనస్ ఇవ్వడం జరుగుతుందని, సాదారణ - 2300/- ప్రతి క్వింటలకు ఉంటుందని, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని, రైతులు వారి ఆధార్ కార్డును నమోదు చేయాలన్నారు. చెక్ పోస్టల దగ్గర రెవిన్యూ, పోలీస్, సివిల్ సప్లై సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. ప్రణాళిక ప్రకారం టోకెన్లు ఇచ్చి సెంటర్‌లకు ధాన్యం వచ్చే విదంగా చూడాలని రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా వరి కొనుగోలు జరగాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు. 128 సెంటర్లలో, జిల్లాలో ఒక లక్ష టన్నుల వరి ధాన్యం సేకరించే ప్రణాళిక పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, మిగతా బ్యాగులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రవాణా విషయంలో రైతులు నష్టపోకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డి.యస్.ఓ మోహన్ బాబు, డి. యం. సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి,మార్కెటింగ్ అధికారి సారంగపాణి, ఆర్‌టీఎ వెంకట్ రెడ్డి,అసిస్టెంట్ మేనేజర్ మోహన్ కృష్ణ, ఏజెన్సి తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా, న్యాయమైన రీతిలో వదిలి వేయబడిన/గుర్తు తెలియని 148 వాహనాల వేలం

● జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



వేలం పాట నిర్వహిస్తున్న ఎస్పీ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(మార్చి 26)ః పారదర్శకంగా, న్యాయమైన రీతిలో వదిలివేయబడిన/గుర్తు తెలియని 148 వాహనాల వేలం నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం (డిటిసి), వికారాబాద్‌లో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో 148 వాహనాల బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది. ఈ వేలం కార్యక్రమంలో వదిలివేయబడిన లేదా గుర్తు తెలియని వాహనాలను నిబంధనల ప్రకారం వేలం వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....., వేలం ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, న్యాయమైన రీతిలో నిర్వహించబడిందని, అందరూ స్వేచ్ఛగా పాల్గొని న్యాయమైన ధరలకు వాహనాలను కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించబడిందని చెప్పారు. ఈ వాహనాలపై ఎవరికైనా యాజమాన్య హక్కులు ఉంటే, వారు గతంలో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించబడిందని, నిబంధనలకు అనుగుణంగా దర్యాప్తు చేసిన తర్వాతనే వేలం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనాల వేలం కమిటీ ఛైర్మన్ జిల్లా అదనపు ఎస్పీ టి.వి. హనుమంత్ రావు,ఏఓ జోతిర్మని, ఏఆర్ డిఎస్‌పి వీరేష్ ,ఆర్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు, వేలం క్రయదారులు పాల్గొన్నారు. వేలం విజయవంతంగా పూర్తిచేసి ఆదాయాన్ని సంబంధిత విభాగానికి అప్పగించడం జరిగింది.



వేలం పాటలో పాల్గొన్న కొనుగోలుదారులు.

# బీసీ సామజిక ఉద్యమం ప్రతి గడప గడపకు చేరాలి

● బషీరాబాద్ బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సోమి శెట్టి జగదీశ్వర్ నియామకం ● యూత్ ప్రెసిడెంట్‌గా సిద్దార్థ గౌడ్ ● బీసీ సంఘం రాష్ట్ర నేత రాజ్ కుమార్ వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 26)ః
బీసీ సామాజిక ఉద్యమం ప్రతి ఊరికి ప్రతి గడప గడపకు చేరాలి అని బీసీ సంఘం జాతీయ కార్య వర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ పేర్కొన్నారు. తాండూరులో బుధవారం నాడు నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్నారు.



బీసీ సంఘం నేతల సమావేశం దృశ్యం

ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆర్. కృష్ణయ్య మొదలు పెట్టిన ఈ సామజిక ఉద్యమం ప్రతి గడపకు చేరి బహుజన వర్గాల్లో రాజ్యాధికారాకాంక్షను రగిలించి రాబోయే రోజుల్లో రాజ్యాధికారం సాధిస్తుంది అని పేర్కొన్నారు. బీసీలు ఐక్యమత్యంగా ఉండి తమ హక్కుల సాధన కొరకు ముందుకు సాగాలి అన్నారు.
అనంతరం బషీరాబాద్ మండలంకు బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సోమి శెట్టి జగదీశ్వర్ ను, యూత్ ప్రెసిడెంట్‌గా సిద్దార్థ గౌడ్ ను నియమించి, నియామకం పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు సయ్యద్ సుకుర్, నరేందర్, లక్ష్మన్ చారి, వీర మాని, ఆకుల శివ కుమార్, రాములు, అరుణ్ రాజ్, చాల్ల హరి, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసిన మారుతి కిరణ్ బూనేటి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 26)ః కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్‌ని రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతీ కిరణ్ బూనేటి, భువనగిరి మాజీ ఎంపీ శ్రీ బూర నర్సయ్య గౌడ్‌తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న రాజకీయ అంశాల గురించి చర్చించారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి గెలుపునకు కావాల్సిన అంశాలను గురించి చర్చించారు. ఇటీవల రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో గెలుపు సాధించడమే ప్రజలు భాజపాపై చూపిస్తున్న విశ్వాసానికి స్పష్టమైన సంకేతం అని అన్నారు. దీనికి అనుగుణంగానే రాష్ట్రంలో స్థానిక సంస్థలలో బిజెపి కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

# విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తా...

● మాజీ వార్డు సభ్యులు బోడంపాటి రవీందర్‌రెడ్డి
● విద్యార్థులకు చల్లని గాలినిచ్చే ఫ్యాన్లు అందజేత



పాఠశాల విద్యార్థులకు టేబుల్ ఫ్యాన్లు అందజేసిన రవీందర్‌రెడ్డి

కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 26) : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తానని మహదేవ్‌పూర్ గ్రామ మాజీ వార్డు సభ్యులు బోడంపాటి రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కొందుర్గు మండల పరిధిలోని లాలపేట్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం రెండు టేబుల్ ఫ్యాన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ఉపాధ్యాయులు భోధించిన పాఠ్యంశాలను శ్రద్దగా విని బాగా చదవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నైతిక విలువలతో నాణ్యమైన విద్యను అందిస్తారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మాన పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకరావాలని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో విజయాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బందులాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, అనురాధ, ఉపాధ్యాయులు అరుంధతీ, దేవేందర్, సునీత, మాదవి, ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

# బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

● యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి దామోదర్ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న దామోదర్ యాదవ్

షాద్‌నగర్, మేజర్న్యూస్ (మార్చి 26): తెలంగాణ రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తర ణలో బాగంగా గొల్ల కురుమ సామాజికవర్గానికి చెందిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి కేటాయించాలని యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి దామోదర్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం షాద్‌నగర్ పట్టణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో దామోదర్ యాదవ్ మాట్లాడుతూ సామాజిక సమీకరణాల ప్రకారం రాష్ట్రంలో 70 ల క్షల జనాభా గల గొల్ల కురుమలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వ కేబినెట్‌లో గొల్ల కురుమలకు అవకాశం కల్పించి వారి ఆత్మగౌరవాన్ని కాపాడాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కురుమ యాదవ సామాజికవర్గం నుండి బీర్ల అయిలయ్య ఒక్కరే అసెంబ్లీలో అడుగుపెట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణ న సర్వే ప్రకారం రెండవ స్థానంలో ఉన్న కురుమ యాదవ కులానికి చెందిన వ్యక్తికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అంజన్ యాదవ్, చెన్నకేశవులు యాదవ్, తిరుమలేష్ యాదవ్, సాయికుమార్ యాదవ్, రమేశ యాదవ్, భాను ప్రకాశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు రోడ్ల గురించి అసెంబ్లీలో
# మరోసరి గళ మెత్తిన ఎమ్మెల్యే బుయ్యని

- ముచ్చటగా మూడో సరి సమస్యలను చెప్పిన ఎమ్మెల్యే
- రోడ్ల దుస్థితి అత్యంత అద్వానంః ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి




తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 26)ః వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం లోని రోడ్ల పరిస్థితి గురించి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మరో సరి అసెంబ్లీలో బుధవారం నాడు గళ మెత్తరు వివిధ రోడ్ల సమస్యలపై ఆయన ముచ్చటగా మూడో సరి అసెంబ్లీలో తమ గళాన్ని వినిపించారు. ప్రతి అవకాశాన్ని రాబట్టు కొని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వివిధ సమస్య లను అసెంబ్లీ స్పీకర్ ద్వారా సంబందింత మంత్రుల దృష్టికి తెస్తున్నారు. మొదటి రోజు కోట్ పల్లీ ప్రాజెక్టు అభివృద్ధి గురించి, రెండవ సరి తాండూరు మున్సిపల్ అభివృద్ధి గురించి మాట్లాడిన ఎమ్మెల్యే, తాజాగా తాండూరు ప్రాంతం రోడ్ల గురించి మాట్లాడారు. తాండూరు మీదిగా వెళ్లే మహబూబ్ నగర్, చించొల్లి రోడ్ పనులు నత్త నడకన నడుస్తున్నాయి అని వేగవంతం చేయాలి అని కోరారు. నేసనల్ హైవే రోడ్ పనులు కావడంతో ఎక్కడి కక్కడనే పనులు సరిగా జరగడం లేదు అన్నారు.

వికారాబాద్... తాండూరు బైపాస్ రోడ్డు పనులు కూడా ఏళ్లు గడుస్తన్న పూర్తి కావడం లేదు అన్నారు. తాండూరు బైపాస్ రోడ్డు పనులు తమరు మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభం అయ్యాయని ఇప్పటి వరకు పూర్తి కావడం లేదు అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పీకర్ దృష్టికి తెచ్చారు. వికారాబాద్.. తాండూరు.. తాండూరు నుండి జహీరాబాద్ వరకు నేష నల్ హైవే నిర్మాణంకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలి అని అన్నారు. ఈ రోడ్డు పనుల కోసం కొన్ని నెలల క్రితం మంత్రి తో కలిసి తాను కూడా ఢిల్లీ వెళ్లి నీతిన్ గాడ్కరి తో కలిసాం అని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఎమ్మెల్యే చెప్పిన సమస్య లు విన్న మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తగిన చర్యలు తీసుకుంటాం అని హైదరాబాద్ నగరం చుట్టూ త్రిబుల్ ఆర్ ఆర్ పనులు ఉన్నాయని అవి పూర్తి కాగానే మిగితా వాటి పై దృష్టిపెట్టి పరిస్కారం చేస్తాం అని పేర్కొన్నారు.

# మాదిగ అమర వీరుల త్యాగం మందక్రిష్ణ
# పోరాట ఫలితమే... ఎస్సీ వర్గీకరణ బిల్లు...

- ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు మల్లిఖార్జన్ మాదిగ


పెద్దేముల్ అంబెద్కర్ విగ్రహం వద్ద మందకృష్ణ మాదిగ ఫోటోకు పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీస్ నాయకులు.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 26)ఃమాదిగ అమర వీరుల త్యాగం మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ బిల్లు నాంది అని వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీస్ అధ్యక్షుడు మల్లిఖార్జన్ మాదిగ అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహం వద్దఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభి షేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీ కరణ సాధనకై ఎమ్మార్పీఎస్ ఎన్నో పోరాటాలు చేసి, ఎస్సీలోని 59 ఉప కులాలకు విద్య, ఉద్యోగం, సంక్షేమ, రాజకీయ రంగాలల్లో సమాన అవకాశాలు దక్కాలని దండోర ఉద్యమాలు చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహిత మందకృష్ణ మాదిగ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్‌ల బిల్లు అసెంబ్లిలో రావడం జరిగిందన్నారు.మందకృష్ణ పోరాటమే వర్గీకరణ బిల్లుకు నాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ, శంకర్ మాదిగ,కోడి కృష్ణ, హరిసుదన్, దాసరి నర్సిములు, రవి,ఆశోక్,బీమప్పు, రత్నమ్మ, రమేష్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ ధ్యేయం

### పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్

బొంరాస్‌పేట్, మార్చి 26 (మేజర్‌న్యూస్): కొడంగల్ ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్‌రెడ్డి ధ్యేయమని పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్ అన్నారు. బుధవారం బొంరాస్‌పేట్ మండల పరిధిలోని మహంతీపూర్ గ్రామంలో సీఆర్ఆర్ నిధులు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కొడంగల్ ప్రాంతం అభివృద్ధి కోసం ఫోకస్ పెట్టారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను మంజూర్ చేస్తుందని, ఎలాంటి అపోహలకు గురి కావోద్దన్నారు. ఈ కార్య


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు

క్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, సీనియర్ నాయ్జులు రాంచంద్రారెడ్డి, మహిపాల్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితి సిబ్బందికి ఐడి కార్డుల పంపిణి


గ్రామ పంచాయితి సిబ్బందికి ఐడి కార్డుల పంపిణి

చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 26)ః మండల పరిధిలోని మందిపల్ గ్రామం లో గ్రామపంచాయితిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి,ఎంపీడీఓ సోమలింగం తహసిల్దార్ ప్రభులు ఆధ్వర్యంలో బుధవారం గుర్తింపు కార్డులు పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి,ఎంపీడీఓ సోమలింగం తహసిల్దార్ ప్రభులు మాట్లాడుతూ... గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రతీ ఒక్కరు సహకరించి గ్రామాల పరిశుభ్రతకు సహకరించాలని అన్నారు.మన గ్రామం శుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు.గ్రామాన్ని సొంత ఇంటిలాగా చూసుకుంటూ మొత్తం పరిశుభ్రంగా చూసుకుంటున్న వారినీ ప్రజలు ఎప్పుడు ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. గ్రామస్తులు తమ ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మందిపల్ పంచాయతీ కార్యదర్శి స్వరూప,వీరాపూర్ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను సకాలంలో చెల్లించి
# గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి

- పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి


పన్ను చెల్లిస్తున్న దృశ్యం

చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 26)ః మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ గ్రామపంచాయితీ కార్యాలయంలో ఇంటి పన్ను చెల్లించిన సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడి భాగస్వాములు అయ్యి ప్రతీ ఒక్కరు సహకరించాలని గ్రామస్తులకు తెలిపారు.గ్రామంలోనీ ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొస్తే సమస్యలకు పరిష్కారం చేస్తానని గ్రామస్తులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్, ఎంపీడీవో


పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్, ఎంపీడీవో

కొడంగల్, మార్చి 26 (మేజర్ న్యూస్): కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, ఎంపీడీవో ఉషశ్రీ బుధవారం పరిశీలించారు. పరీక్షల నిర్వాహణ, విద్యార్థులకు సౌకర్యాలు, భద్రత ఏర్పాట్లను వారు పరిశీలించారు. అధికారులతో కలిసి అన్నీ ఏర్పాట్లను సమీక్షించి సలహాలు, సూచనలు చేశారు. బుధవారం జరిగిన గణితం పరీక్షకు 994 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా రెగ్యులర్ (4), ప్రైవేట్ (8) మంది గైర్హాజరైనట్లు పరీక్ష కేంద్రాల నిర్వాహకులు తెలిపారు.

## 29న పెద్దేముల్ ఎఫ్ఎస్‌సీఎస్ సర్వసభ్య సమావేశం...

- సభ్యులు అందరు పాల్గొని విజయవంతం చేయాలి
- చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి




పెద్దేముల్, మేజర్ న్యూస్ (మార్చి 26): పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ 48వ సాధారణ సర్వసభ్య సమావేం ఈ నెల 29 శనివారం ఉదయం 10,30 నిమిషాలకు ప్రారంభం అవుతుందని సంఘం చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, మెనేజర్ మురళీగౌడ్‌లు బుదవారం ఓ ప్రకటనలో తెలిపారు.2024-25 సంవత్సరపు అర్ధ వార్షిక అనగా 01 -04 -2024 నుండి 30 -09-2025 వరకు గల జమ ఖర్చుల పట్టికను పరిశీలించి ఆమోదించుట .2024-25 ఆస్తి అప్పుల పట్టికను పరిశీలించుట , 2025-26 అంచన బడ్జెట్‌ను నిర్ణయించుట ,2024 సంవత్సర లెక్కలు చేయించుట గురించి, సంఘం యొక్క బైలాస్, స్టాఫ్ బైలాస్ సవరణ చేయుట గురించి, గ్రామాల వారిగ ఓటరు లీస్టు జాబిత తయారు చేయుట గురించి ,అధ్యక్షుల వారి అనుమతితో ఇతర అంశాలు చర్చించుట గురించి సమావేశం నిర్వహించటం జరుగుతుందని మేనేజర్ మురళీగౌడ్ తెలిపారు. సర్వసభ్య సమావేశంకు సర్వసభ్యులు అందరు పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# భవన కార్మికుల మహాసభలను జయప్రదం చేయాలి

## ఆహ్వాన సంఘం కార్యదర్శి పానుగంటి పర్వతాలు



శంషాబాద్, మేజర్ న్యూస్ (మార్చ్ 26) : ఎప్రిల్ 21, 22న శంషాబాద్లో జరుగనున్న భవన నిర్మాణ కార్మికులు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ మరియు కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కార్యదర్శి పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన శంషాబాద్లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు... మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ మహా సభలు శంషాబాద్లో రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ఆద్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహా సభలకు సుమారు ఐదు వందల మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొననున్నారన్నారు. ఈ మూడు సంవత్సరాల నుంచి ప్రభుత్వం ద్వారా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పరంగా చేసింది ఎమిటి వారికి నిత్యం ఎదురవుతున్న మౌలిక సదుపాయాల సమస్యలను ఎలా పరిష్కరించాలని ఎలాంటి పోరాటాలు చేయాలని ఈ సభలో చర్చించనునట్లు తదనుగుణంగా వాటిపై తీర్మానాన్ని చేయనున్నట్లు ఆయన తెలిపారు. రంగారెడ్డి జిల్లా పారిశ్రామిక ప్రాంతంతోపాటు నిత్యం నిర్మాణ రంగంలో భహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతం ఈ నిర్మాణాల్లో పనిచేస్తున్న కార్మికులు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలో ఉన్న వివిధ రాష్ట్రాల నుండి కార్మికులు పనిచేస్తున్నారు. ఈ కార్మికులకు ఎలాంటి చట్టాలు విధివిధానాలు లేకుండా 8గంటలు పనిచేసే కార్మికులతో 12గుంటలలు గుత్తేదారు విధానం ద్వారా శ్రమ దోపిడీ చేస్తున్నారని తెలిపారు. 12గుంటలలు పనిచేసే వారికి 2 వేలు కూలి ఇవ్వాలి కానీ 8 వందలు మాత్రమే కూలి డబ్బులు చెల్లిస్తున్నారు. పెద్ద నిర్మాణ సంస్థల గుత్తేదారులు ఇలాంటి దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. సరియైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఒకే రేకుల షెడ్డు కింద వందల మంది కార్మికులకు వసతి ఇస్తున్నారు. దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇలాంటి బానిస సమాజం పోకడలు కన్పిస్తోందన్నారు. వలస కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సమస్యలపై 21,22న జరుగుతున్న మహాసభల్లో కూలంకషంగ చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆయన చెప్పారు. లేభరడ్డాలో కార్మికులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. అందుకు ఎప్రిల్ 21, 22న శంషాబాద్లో జరుగనున్న భవన నిర్మాణ కార్మికులు మహాసభలను భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్యదర్శి పానుగంటి పర్వతాలు, ప్రధాన కార్యదర్శి కన్యాగారి నర్సింహా రెడ్డి, నర్రగిరి, యాదయ్య పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : సీఐ భూపాల్ శ్రీధర్

చేవెళ్ల, మేజర్న్యూస్(మార్చి 26): ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో గత రెండేళ్ల నుంచి సీసీ కెమెరాలు పని చేయకపోవడంతో గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్రయ్యగౌడ్ స్వంత డబ్బులతో మరమ్మత్తులు చేయించి వాడుకలోకి తీసుకొచ్చారు. బుధవారం సీఐ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ.... ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు తప్పక ఉండాలన్నారు. దొంగతనాలు, నేరాలు పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండా తీసుకోవాలన్నారు. వాహనాలకు ఇన్సురెన్స్ తప్పక ఉండాలన్నారు. అనంతరం సీసీ కెమెరాలను బాగు చేయించి మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య సీఐ, ఎస్సైలు అభినందించారు. ఈకార్యక్రమంలో ఎస్సైలు శ్రీకాంత్రెడ్డి, సంతోష్రెడ్డి, శిరీష, పోలీస్ సిబ్బంది,



మాజీ ఉపసర్పంచ్ నాగిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, మాజీ వార్డు సభ్యులు కావలి సత్యనారాయణ, చందన్వెల్లి ఆశోక్, చాకలి జంగయ్య, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు ఉన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఐమాస్ట్ లైట్లు ఏర్పాటు



కందుకూరు, మేజర్న్యూస్ ( మార్చి 26): కందుకూరు మండల కేంద్రం కొత్తగూడలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల,వసతిగృహంలో ఐమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి ఆధ్వర్యంలో, నాయకులు, ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. అభివృద్దే లక్ష్యంగా, సమస్యల పరిష్కారంగా ప్రభుత్వం ముందుకెళ్తుందని,ఇంచార్జీ మంత్రి శ్రీధర్బాబు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, బొక్క భూపాల్రెడ్డిల ప్రత్యేక చొరవతో 4లక్షల రూపాయల నిధులతో లైట్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొక్క నరేందర్రెడ్డి, దామోదర్రెడ్డి, సౌడపు శేఖర్ గౌడ్, కుమ్మరి కృష్ణయ్య, సౌడపు శంకర్ గౌడ్, బొక్క దేవేందర్రెడ్డి,బొక్క హనుమంత్రెడ్డి, ఎండి ఖాదీర్, బొక్క రాజశేఖర్రెడ్డి, ప్రధానోపాధ్యాయులు భార్గవి, ఉపాధ్యాయులు అర్చన, క్లారా,మంజుల,రమాదేవి, ప్రమోద, విమల, విజయలక్ష్మీ, అమృత, స్రవంతి, పాల్గొన్నారు.

## మీర్పేట్ బిజెపి నాయకులు నూతన జిల్లా అధ్యక్షులకు ఘనంగా సత్కారం



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 26): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భారతీయ జనతా పార్టీ మాజీ కార్పొరేటర్లు జిల్లా రథసారథి పంతంగి రాజు భూపాల్ గౌడ్ నీ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించి శివాజీ విగ్రహాన్ని బహుకరించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. రాజ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ... వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ బలోపేతనానికి ప్రతి కార్యకర్త శ్రద్ధగా శ్రమించాలని కోరారు. ప్రతి కార్యకర్త నాయకులు అందరూ కలిసికట్టుగా ఒకే తాడుపై నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నీలా రవి నాయక్, ఇంద్రావత్ రవి నాయక్, నాయకులు కిషోర్, గాజుల మధు, తిరుపతి రెడ్డి శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మేకలు దొంగిలించిన నిందితుల అరెస్ట్



మాట్లాడుతున్న ఎస్ఐ వెంకటేష్

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 26)ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ముర్తూజపల్లి గ్రామానికి చెందిన బైకని రాజు కు చెందిన ఎనిమిది మేకలను దొంగలించిన ముగ్గురు నిందితులను బుధవారం ఆరెస్ట్ చేసి న్యాయమూర్తి ముందు హాజరు పరిచినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. నిందితులంతా 18 సంవత్సరాల లోపు కలిగిన వారు అని, వారు దొంగతనానికి వినియోగించిన కారును సీజ్ చేసినట్లు ఆయన వివరించారు.

**పోక్సో కేసులో ఇద్దరు నిందితులకు జైలు శిక్ష విధించిన ఎల్బీనగర్ కోర్టు**

శంకరల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 26) ఓ ఇంట్లోకి వెళ్లి తల్లి, కూతుళ్లను బూతులు తిట్టి, మానసికంగా వేధించిన కారణంగా ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్షతోపాటు, జరిమానాను బుధవారం ఎల్బీ నగర్ ఫోక్సో కోర్టు విధించింది. మోకీల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్పల్లి మండలం మహారాజ్పేట్ గ్రామానికి చెందిన ఓ తల్లి కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండగా, ఆమెకు 17 ఏళ్ల కూతురు ఉంది. అయితే 2017 డిసెంబర్ 11న కూలీ డబ్బులు ఇచ్చేందుకు వెంకటేశం అనే మేస్త్రి తమ ఇంటికి రాగా, అదే సమయంలో గ్రామానికి చెందిన భాస్కర్ వారి ఇంటికి వచ్చి బియ్యం అడిగాడు. తమ ఇంట్లో బియ్యం లేవని తల్లి కూతుర్లు సమాధానం ఇవ్వగా, అక్కడే ఉన్న మేస్త్రిని ఇంట్లోకి ఎందుకు వచ్చావని భాస్కర్ బూతులు తిట్టాడు. అంతలోనే బద్రి రామ చంద్రయ్య అనే వ్యక్తి వచ్చి, తల్లి కూతుర్లను బూతులతో తిడుతూ, మానసికంగా బాధపెట్టాడు. దీంతో తల్లి కూతుర్లు అప్పటి శంక రపల్లి పోలీస్ స్టేషన్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. జరిగిన ఘట నపై పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ సాగిం చారు. పోలీసులు ఇచ్చిన విచారణ ప్రకారం బుధవారం రోజున ఎల్బీనగర్ పోక్సో కోర్టు న్యాయమూర్తి పద్మావతి విచారణ జరిపి భాస్కర్ కి ఏడాది జైలు శిక్షతోపాటు, రూపాయలు రెండు వేల జరి మానా, బద్రి రామచంద్రయ్యకు రెండు సంవత్సరాల శిక్షతోపాటు, రూపా యలు 8 వేల జరిమానా మరియు బాధితు రాలు కుటుంబానికి రూపాలు 50 వేల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశం చింది.

# పంచాయితీ కార్యదర్శి మృతికి సంతాపం



షాద్నగర్, మేజర్న్యూస్ (మార్చి 26): ప్రమాదంలో మృతి చెందిన పంచాయితీ కార్యదర్శికి కేశంపేట మండల పరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బంది సంతాపం తెలియజేశారు. మహేశ్వరం మండలం ఎన్డి తండా పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తున్న సక్కుబాయి మంగళవారం రాత్రి తన భర్తతో కలసి వెడుతుండగా కొత్తూరు వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందింది. ఆమె భర్త కూడా చికిత్సపొందుతూ మృతి చెందడంతో వారికి ఉన్న సంతానం నలుగురు అనాధలయ్యారు. వీరి మృతికి సంతాపంగా బుదవారం కేశంపేట మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి సక్కుబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి సిబ్బంది నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంపివో కిష్టయ్య, పంచాయితీ కార్యదర్శులు నదీమ్, శ్రీనివాస్, జగన్, విద్యావతి, మల్లేష్, రమేశ్, యాదగిరి,ప్రశాంతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో బలమైన శక్తిగా బిజెపి

## రాజ్ భూపాల్ గౌడ్ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నరేష్ యాదవ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 26):రంగారెడ్డి జిల్లాలో బలమైన శక్తిగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించబోతుందని బిజెపి ఓబీసీ సెల్ అధ్యక్షులు, బడంగ్ పేట్ కార్పొరేషన్ 11వ వార్డు కంటెస్టెడ్ కార్పొరేటర్ పేరామోని నరేష్ యాదవ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను మంగళవారం శంషాబాద్ లోని వారి నివాసంలో పేరా మోని నరేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ యాదవ్ మాట్లాడుతూ. నూతన జిల్లా అధ్యక్షులు రాజు భూపాల్ గౌడ్ సారథ్యంలో రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఒక తిరుగులేని శక్తిగా అవతరించబోతుందని అన్నారు. అలాగే రానున్న ఎన్నికల్లో అత్యధిక ప్రజాప్రతినిధులను భారతీయ జనతా పార్టీ సాధించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుజ్జుల పద్మారావు, బిజెపి సీనియర్ నాయకులు కోట్ల రంగనాథ్, మాజీ వార్డ్ మెంబర్ కెవెన్ నందీశ్వర్, బిజెపి సీనియర్ నాయకులు గుర్జని గణేష్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు ఎండి నయీమ్ అడ్వకేట్, ఎన్ జగదీష్, బెల్లీ గణేష్, నల్ల కాపు ప్రవీణ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ పార్టీలో పాల్గొన్న షేక్ అఫ్జల్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 26):జల్ పల్లి మున్సిపాలిటీ వాది ఏ ముస్తఫా ప్రధాన రహదారి, అజీమ్ భాయ్ మెకానిక్ షాప్ లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా మాజీ ఎంపిటిసి షేక్ అఫ్జల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ అఫ్జల్ మాట్లాడుతూ. పేద మధ్యతరగతి ముస్లింల కోసం ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. అల్లా కృపతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సయ్యద్ అలీ, సౌద్ అవల్గి, అజీమ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మండలంలో
# జోరుగా ఐపీఎల్ బెట్టింగ్లు

● యువతే టార్గెట్ ● విచ్చలవిడిగా యాప్స్ ● బెట్టింగ్ జరిగేదిలా ● జోరుగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బెట్టింగ్ ● కట్టడి చేయకుంటే కష్టమే.. ● వ్యసనంగా మారిన ఐపీఎల్ బెట్టింగ్ ● ఈజీ మనీ కోసం యువకుల ఆరాటం ● రోజుకు లక్షల రూపాయలు చేతులు మారుతున్న వైనం ● పందెం కోసం బైక్, బంగారం తాకట్టు ● వ్యవహారమంతా ఆన్లైన్లోనే ... ● లక్ష రూపాయల బెట్టింగ్ పెట్టి ఆత్మహత్య చేసుకున్న సోమేశ్ ● క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు : అద్దాని సత్యనారాయణ, మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్

**కోట్లాదిమంది ప్రేక్షకులు ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) టోర్నమెంట్ ప్రారంభమైంది.. ఈ ఐపీఎల్ సీజన్ వచ్చిందంటే క్రికెట్ అభిమానుల సంగతి పక్కన పడితే బెట్టింగ్ రాయుళ్లు, బెట్టింగ్ మాఫియా చెలరేగిపోతుంటారు. మ్యాచ్ మ్యాచ్కు కాకుండా బాల్ బాల్ కు పందెం కట్టి రూ.వేల నుంచి రూ.లక్షల వ్యాపారం చేస్తున్నారు. పందెం నడిపేవారు, పందెం కాసేవారు ఎవరూ ఒకరినొకరు చూసుకున్న పరిస్థితి ఉండదు. ఈ వ్యవహారమంతా ఆన్లైన్లోనే జరుగుతుంది. ఈ బెట్టింగ్ కు యువత ఆకర్షితులై ఒకటి రెండు మ్యాచ్లతో మొదలు పెట్టి అప్పులపాలై ఆర్థికంగా చితికిపోవడమే కాకుండా ఆత్మహత్యలు పాల్పడుతున్నారు. దేశ వ్యాప్తంగా బెట్టింగ్ యాప్లను ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటున్నారు. టెలిగ్రామ్ యాప్ బెట్టింగ్ ఫిక్స్ పేరుతో ఛానళ్లను ప్రారంభించి అందులో మ్యాచ్ ప్రిడిక్షన్స్ చెబుతూ యువతను బెట్టింగ్ వైపు ఆకర్షిస్తూ క్రికెట్ బుకీలు తమ కార్యకలాపాలను విస్తృతం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలో జోరుగా సాగుతోంది. గతంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారే ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్లు చేస్తుండేవారు. ప్రస్తుతం చేతిలో స్మార్ట్ ఫోన్ ఉన్న చాలా మంది బెట్టింగ్ కు సై అంటున్నారు. గంజాయి, ఇతర చెడు వ్యసనాలకు బానిసలైన పలువురు యువకులు అవసరమైన డబ్బు కోసం ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడుతూ రూ.వేలు, రూ.లక్షలు పోగొట్టుకోవడమే కాకుండా అప్పుల పాలవుతున్నారు. వారి నిర్వాకానికి పరువు బజారునపడుతుందనే భయంతో కొంత మంది తల్లిదండ్రులు పిల్లలు చేసిన అప్పులు తీర్చలేక నరకం అనుభవిస్తున్నారు. ఈ క్రికెట్ బెట్టింగ్ మేడ్చల్ మండలంలో ఇటీవల కాలంలో పెరిగిపోయాయి.**



క్రికెట్‌లో లక్ష రూపాయల బెట్టింగ్ పెట్టి ఓడిపోవడంతో ఆత్మహత్య చేసుకున్న సోమేశ్

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 26) :** మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగులు జోరుగా నడుస్తున్నాయి. ముఖ్యంగా మేడ్చల్ పట్టణంలోని ప్రధాన నిలయాలైన ప్రధాన చౌరస్తాలు, టీ కొట్లు, పాన్ షాపులు, ఫైనాన్స్ షాపులు, ప్లాట్ల లే అవుట్లలో ప్రస్తుతం ఐపీఎల్ బెట్టింగ్ కు అడ్డాగా మారాయి. మ్యాచ్, బంతి గాల్లోకి లేచిన సమయం, బ్యాట్మెన్ చేసే పరుగులు, ఎవరు గెలుస్తారనే దానిపై సెకన్ల వ్యవధిలో పందెం కాస్తున్నారు. గెలుపొందిన వారి బ్యాంకు ఖాతాల్లో గూగుల్ పే, ఫోన్ పేల ద్వారా డబ్బు జమ చేస్తున్నారు. రూ.వెయ్యి నుంచి రూ.10 వేలతో పాటు రూ. లక్ష వరకు క్రికెట్ బెట్టింగ్లు నడుస్తున్నాయి.

**యువతే టార్గెట్...:**

క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే నిర్వాహకులు ముఖ్యంగా యువతను టార్గెట్ చేస్తున్నారు. ఇంటర్, డిగ్రీ, బీటెక్ ఇలా ఉన్నత విద్య అభ్యసిస్తున్న చాలా మంది ఫోన్ నంబర్లకు కాల్ చేసి బెట్టింగ్ వేస్తావా అని అడగడం విశేషం. ఇదే అదునుగా ఈజీ మనీ ఎలా సంపాదించాలో మెసేజ్ల ద్వారా మోటివేట్ చేస్తూ మెల్లిగా వారి నుంచి బ్యాంకు అకౌంట్లు, పాన్ కార్డు, ఆధార్ తదితర వివరాలను తీసుకుంటున్నారు. రూ. వెయ్యి రూ.రెండు వేలతో మొదలైన బెట్టింగ్ ఒకటికి రెండు రెట్లు డబ్బులు రావడంతో.. ఇంకా ఎక్కువ వస్తాయనే ఆశతో చాలా మంది అధిక మొత్తంలో బెట్టింగ్ లో డబ్బులు పెట్టి అప్పుల పాలవుతున్నారు. ఇప్పటి వరకు చాలా మంది నష్టపోయిన వారే ఉన్నారు. రూ.5 రూ.10 వడ్డీ లెక్కన అప్పులు చేసేందుకు సైతం వెనకాడడం లేదు.

**బెట్టింగ్ జరిగేదిలా....:**

20-20 ఐపీఎల్ మ్యాచ్లో మొదటి ఐదు.. చివరి మూడు ఓవర్లు చాలా కీలకం. మొదటి ఐదు ఓవర్లకు రూ. వేలల్లో బెట్టింగ్ జరిగితే.. 10వ ఓవర్ పూర్తయేసరికి మరి కొంత పెరుగుతుంది. మ్యాచ్ ఉత్కంఠను బట్టి..15, 16, 17 ఓవర్లలో బ్యాట్మెన్, బౌలర్, ఓవరాల్గా మ్యాచ్కు రూ.వేలు, రూ.లక్షల్లో పందెం కాస్తుంటారు. ఎక్కువగా 18, 19 ఓవర్ల సమయంలో మూడు బంతులపై బెట్టింగ్ చేస్తారు. చివరి ఓవర్ సమయంలో ప్రతి బాలు ఫోర్, సిక్స్ తో పాటు విజేత ఎవరనే దానిపై డబ్బు కుమ్మరిస్తూ ఉంటారు.

**విచ్చలవిడిగా గ్రామీణ ప్రాంతాల్లో బెట్టింగ్ :**

ఐపీఎల్ బెట్టింగ్ వ్యవహారం గ్రామీణ ప్రాంతాలకు కూడా పాకుతోంది. లక్షల్లో కాకుండా వందల సంఖ్యలో బెట్టింగ్లకు పాల్పడుతున్నారు. యువకులు రూ.వెయ్యి నుండి మొదలు పెడుతున్నట్లు ప్రచారం సాగుతోంది. వారి ఆర్థిక పరిస్థితులను బట్టి బెట్టింగ్లకు పాల్పడుతున్నారు. ఐపీఎల్ మ్యాచ్లు యువకుల్లో ఎక్కువమంది చూస్తుంటారు. ఎక్కువ మంది ఒకేచోట చేరి మ్యాచ్లు చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఆ సమయంలో చిన్న చిన్న బెట్టింగ్లకు పాల్పడుతున్నారు. పట్టణానికే పరిమితమైనదనుకున్న బెట్టింగ్ జబ్బు కాస్త గ్రామీణ ప్రాంతాలకు కూడా పాకింది.

**కట్టడి చేయకుంటే కష్టమే...:**

ఐపీఎల్ బెట్టింగ్ కాస్త వ్యసనంగా మారింది. దీనిని కట్టడి చేయకుంటే మాత్రం భవిష్యత్తులో కష్టమే. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఐపీఎల్ మ్యాచ్లు కొనసాగుతున్నాయి. ఈ మ్యాచ్ల కోసం బెట్టింగ్ రాయుళ్లు ఎదురు చూస్తుంటారు. బెట్టింగ్లకు పాల్పడుతూ దండిగా సంపాదించుకునే వాళ్లు తక్కువమందే. బెట్టింగ్లతో ఆర్థికంగా నష్టపోతున్న వాళ్లు ఎక్కువ మంది ఉంటున్నారు. బెట్టింగ్ మరింతగా ముదిరిపోక ముందే దీనిని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బెట్టింగ్లకు యువత చిత్తు కాకముందే దీనిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.




**నిండు ప్రాణాన్ని బలికొన్న క్రికెట్ బెట్టింగ్ :**

క్రికెట్ బెట్టింగ్ యాప్ లో రూ.లక్ష పోగొట్టుకుని తీవ్ర మనోవేదనకు గురై ఓ యువకుడు రైలు పట్టాల కింద పడి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మంగళ వారం మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌడవెల్లి రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిం ది. వివరాల్లోకి వెళ్తే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి జిల్లాకు చెందిన రమణ,కనకమ్మ దంపతుల ఏకైక కుమారుడు సోమేష్ (29)తో కలసి సుమారు 25 సంవత్సరాల క్రితం ఉపాధి నిమిత్తం మేడ్చల్ మండలంలోని గుండ్లపోచంపల్లికి వలస వచ్చారు. సోమేశ్ దేవరయాంజల్ ప్రాంతంలోని ఓ ప్రైవేటు పరిశ్రమలో అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. గత ఐదు సంవత్సరాల క్రితం తన సోదరి వివాహాని కోసం తెచ్చిన కొంత డబ్బులను బెట్టింగ్ పోగొట్టుకున్నాడు. ఈ విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించుకున్నాడు. తాజాగా సోమేశ్ సోమవారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్ లో లక్ష రూపాయలు ఓ బెట్టింగ్ యాప్ లో పోగొట్టుకున్నట్లు తన బాల్య మిత్రుడికి ఫోన్ ద్వారా తెలిపాడు. స్నేహితుడు ఎంత నచ్చ చెప్పిన సోమేశ్ వినకుండా తాను ఆత్మహత్య చేసుకుంటానని తాను బెట్టింగ్ పెట్టిన డబ్బులు తన కంపెనీకి సంబంధించినవని చెప్పుకొచ్చాడు. డబ్బులు సర్దుబాటు చేసి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూద్దామని సోమేష్ కు తన మిత్రుడు ఎంత నచ్చజెప్పినా వినకుండా రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ఏడు నిమిషాల ముందు సోమేష్ తన మిత్రుడికి వాట్స్ ఆప్ ద్వారా లోకేష్ పంపించాడు.

**క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు**
**: అద్దాని సత్యనారాయణ, మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్**



ప్రస్తుతం ఐపీఎల్ నడుస్తున్నందున చాలామంది యువకులు ఈజీగా డబ్బు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్నార ని, అలాంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ తెలిపారు. క్రికెట్ బెట్టింగ్‌తో ఆర్థికంగా దెబ్బతిని ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, కాబట్టి యువత వీటికి దూరంగా ఉండాలని కోరారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. వినోదం కోసం ఆడే ఆటను వినోదంగానే చూడాలన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే 9490617225కు సమాచారం ఇవ్వాలని కోరారు.







# చిన్న గోల్కొండలో యథేచ్ఛగా అక్రమ గిడ్డంగుల నిర్మాణాలు

## చూసిచూడని ధోరణిలో అధికారులు



శంషాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 26): శంషాబాద్ మండల పరిధిలోని చిన్న గోల్కొండ గ్రామ రెవెన్యూ పరిధిలో ఏదేచ్ఛగా గిడ్డంగుల నిర్మాణాలు చేపడుతున్నా... చూసిచూడని ధోరణిలో పట్టించుకునే నాధుడే కరువయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. శంషాబాద్ మండల పరిధిలోని చిన్న గోల్కొండ గ్రామంలో గ్రామం చుట్టూ పెద్ద ఎత్తున గత కొన్నేళ్లుగా గిడ్డంగుల నిర్మాణాలు చేపడుతున్న అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున గిడ్డంగుల నిర్మాణాలు ప్రజాప్రతినిధుల చొరవతోటే నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. అధికారులు సైతం గిడ్డంగుల నిర్మాణాల విషయంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం ఏమిటో అర్థం కావడంలేదని స్థానికులు వాపోతున్నారు. జీవో ట్రిబుల్ వన్ నిబంధనలు ఉన్నప్పటికీ ఏదేచ్ఛగా నిర్మాణాలు సాగడం వీరికి సహకారం అందిస్తున్నటువంటి ప్రజా ప్రతినిధులు కూడా సహకరించడంతోటే ఇలా విచ్చలవిడిగా గిడ్డంగుల నిర్మాణాలు జరుగుతున్నాయని ఇది నిబంధనలకు విరుద్ధమని నిబంధనలను తుంగలో తొక్కి ఇలా నిర్మాణాలు చేస్తున్నప్పటికీ పట్టించుకోవడం మతల భేమిటో అర్థం కాని విషయం గా మారిందని స్థానికులు వాపోతున్నారు. ప్రజా ప్రతినిధుల ఫోటోలు పెట్టి నిర్మాణాలు చేపడుతుండడం సామాన్య ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల చిన్న గోల్కొండలో ప్రధాన రహదారిపై ఓ నిర్మాణదారుడు ప్రజాప్రతినిల ఫోటోలు పెట్టి యదేచ్ఛగా గిడ్డంగుల నిర్మాణం చేపట్టాడు. ఈ విషయాలపై అటు అధికారులు పట్టించుకోకుండా ప్రజాప్రతినిధులు కూడా నిర్మాణదారులకు సపోర్టు ఇవ్వడం ఇది ఎంతవరకు సమంజసం అని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి గ్రామం చుట్టూ పెద్ద ఎత్తున గిడ్డంగుల నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# ధరణి పెండింగ్‌ల క్లియరెన్స్‌పై స్పెషల్ డ్రైవ్

- మూడు చింతలపల్లి తహసీల్దారు కార్యాలయంను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 26)ః
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి బుధవారం మూడు చింతలపల్లి తహసీల్దారు కార్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలపై సమీక్ష నిర్వహించారు. మొత్తం ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయో తహసీల్దారు నర్సింహారెడ్డి నుంచి ఆయన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలంటూ అధికారులను ఆదేశించారు. ధరణి వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెరగాలంటే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో పరిష్కరించడం అవసరమని చెప్పారు.కార్యాలయ సిబ్బంది పని తీరు, నిబంధనలు పాటించే విధానాన్ని కూడా ఆయన పరిశీలించారు. ఈ తనిఖీలో తహసీల్దారు నర్సింహారెడ్డి తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మ భిక్షం సేవలు మరువలేనివి



ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న తప్పెట్ల రాములు గౌడ్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 26)ః మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో తప్పెట్ల రాములుగౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మ బిక్షం 14వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిజాం వ్యతిరేక పోరాటం భూమికోసం ముక్తి కోసం సాగించిన రైతన్న ఉద్యమంలో ప్రధాన కీలక పాత్ర పోషించినారన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మలపల్లి వెంకటేష్ యాదవ్, కొంపల్లి యాదగిరి గౌడ్, కొవ్వూరి రాజయ్య, మామిండ్ల చంద్రయ్య, కొంపల్లి మల్లేష్ గౌడ్, కొంపల్లి వీరస్వామి, యాదయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అనధికార నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోండి - జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ సికింద్రాబాద్

హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; జోనల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ సిబ్బందితో ఈరోజు తన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది కొనసాగుతున్న అనధికార నిర్మాణాలు మరియు ఆక్రమణలపై తక్షణమే అవసరమైన పరిష్కార చర్యలు తీసుకోవాలని గట్టిగా హెచ్చరించారు. ఈ సమావేశానికి సికింద్రాబాద్ సర్కిల్ మరియు బేగంపేటకు చెందిన శ్రీనివాస్, సిటీ ప్లానర్, ఎస్ బి జెడ్, విట్టల్, ఏసీబీ, స్మ్రిత, డీసీపీ, శ్రీనివాస్, ఏసీబీ సెక్షన్ అధికారులు మరియు మున్షీలు హాజరయ్యారు.

## కొలొరెక్టల్ క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించేందుకు అపోలో క్యాన్సర్ సెంటర్స్ కొత్త స్క్రీనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభించింది



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో కొలొరెక్టల్ క్యాన్సర్ కేసుల పెరుగుదల నేపథ్యంలో, అపోలో క్యాన్సర్ సెంటర్స్ కొత్త స్క్రీనింగ్ ప్రోగ్రామ్ ను ప్రారంభించింది. ఈ కార్యక్రమం ముందస్తు స్క్రీనింగ్ ద్వారా రోగ ని ం ా ధ ం ణ న ు మెరుగుపరచడం, చికిత్స ఖర్చులను తగ్గించడం, మరింత మంది రోగులను ముందుగా గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుంది.భారతదేశంలో అధిక శాతం కేసులు అధునాతన దశల్లోనే గుర్తించబడుతుండటంతో, రోగుల సర్వైవల్ రేట్లు తగ్గిపోతున్నాయి. దేశంలో ఐదేళ్ల సర్వైవల్ రేటు 40శాతం కంటే తక్కువగా ఉండటం ఆందోళనకరమని పరిశోధనల్లో తేలింది.ముందస్తు స్క్రీనింగ్ ప్రాముఖ్యత కొలొరెక్టల్ క్యాన్సర్‌కు ప్రధాన లక్షణాలుగా మల విరేచనాలు లేదా మలబద్ధకం, మలంలో రక్తస్రావం, అనూహ్యంగా బరువు తగ్గడం, కడుపులో అసౌకర్యం కనిపిస్తాయి. తక్కువ ఫైబర్ ఉన్న ఆహారం, నిశ్చల జీవనశైలి, ఊబకాయం, కుటుంబ చరిత్ర వంటి అంశాలు ప్రధాన ప్రమాద కారకాలు.
కార్యక్రమంలో ఫీకల్ ఇమ్యునోకెమికల్ టెస్ట్ అనే నాన్-ఇన్వాసివ్ పరీక్షను ఉపయోగిస్తారు. ఇది మలంలో రక్తపు ఆనవాళ్లు గుర్తించడానికి సహాయపడుతుంది. సగటు ప్రమాద స్థాయిలో ఉన్న 45 ఏళ్లు పైబడినవారు ఫిట్ పరీక్ష చేయించుకోవచ్చు, అధిక ప్రమాద స్థాయిలో ఉన్నవారికి కొలానోస్కోపీ సిఫారసు చేయబడుతుంది.
అపోలో క్యాన్సర్ సెంటర్స్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ అజేష్ రాజ్ సక్సేనా మాట్లాడుతూ, "ముందస్తుగా గుర్తింపు వల్ల కోలొరెక్టల్ క్యాన్సర్ చికిత్స సమర్థంగా చేయవచ్చు. సరైన ఆహారం, వ్యాయామం, స్క్రీనింగ్ పద్ధతులు ఎంతో అవసరం" అన్నారు. గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ రఘు డికె ప్రకారం, "భారతదేశంలో సి ఆర్ సి ఎక్కువగా యువతను ప్రభావితం చేస్తోంది. దీన్ని అదుపులో పెట్టేందుకు ముందస్తు స్క్రీనింగ్ తప్పనిసరి" అన్నారు.

# ప్రభుత్వ బడికి రాత్రి వేళ సైతం వెలుగులు

## కెఎల్ఆర్ చొరవతో పాఠశాలలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు



కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 26): విద్యార్థులు రాత్రి వేళలో ఆటలు,పాటలతో పాటు,చదువు కోవడానికి ఐమాస్ట్ లైట్లు ఎంతో ఉపయోగపడతాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. కందుకూరు పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైమాస్ట్ (వీధి దీపాలు)ను కెఎల్ఆర్ ప్రారంభించారు.
ఈకార్యక్రమంలో కందుకూరు మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు పీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్, సరికొండ జగన్, సరికొండ పాండు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు బొమ్మకూరు ప్రశాంత్ కుమార్, కంబాల పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, అందుగుల సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి వరుణ్ రెడ్డి, ఎగ్గిడి జగదీష్, ఎండి. మొయినొద్దీన్ సూరసాని ప్రతాప్ రెడ్డి, గాదె కుమార్, గడేల అనిల్, ఎడ్ల కృష్ణ, ఎగ్గిడి నర్సింహా, కందడి శ్రీశైలం, చిందం శ్రీకాంత్,మోటే రమేష్, పాముల కృష్ణ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెన్నారెడ్డి గూడలో ట్రాక్టర్ బోల్తా ఒకరి మృతి







జిల్లేడు-చౌదరి గూడెం. మేజర్ న్యూస్:(మార్చి.26): మండల పరిధిలోని చెన్నా రెడ్డి గూడ గ్రామ పాఠశాల ముందు బుధవారం నాడు మధ్యాహ్నం సమయములో జకారము గ్రామ పంచాయతీ పరిధిలోని మల్క పహాడ్ నుండి ఎలుకగుడెం గ్రామానికి ఇటుక లోడు తో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడింది అని స్థానిక ఎస్ ఐ విజయ్ తెలిపారు. ట్రాక్టర్ నెంబర్ టీ ఎస్ 07 %బ.ఎ%.2328 నెంబరు గల ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్త వల్లనే ట్రాక్టర్ బోల్తా పడింది అని ఆయన తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ రాజు అనే వ్యక్తి ఒరిస్సా రాష్ట్ర నికి చెందిన వారని ఎస్. ఐ విజయ్ తెలిపారు. మృతుడు కూడా ఒరిస్సా రాష్ట్రం కు చెందిన వారని ఎస్ ఐ తెలిపారు. మృతుడు సంతను పోరియ 40 అనే వ్యక్తి ఒరిస్సా రాష్ట్రం కు చెందిన వారని ఎస్ ఐ తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలిం చడము జరిగిందని ఆయన తెలిపారు. మృతుని బార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు.

## జైస్వాల్ వాడ బస్తీ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే దానం నాగేందర్ కు జైస్వాల్ వాడ బస్తీ సమస్యలపై యూత్ కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనీష్ కుమార్ ఆధ్వర్యంలో బస్తీ వాసులు వినతి పత్రం అందజేశారు. బుధవారం బస్తి మైనారిటీ లీడర్ ఎండి సర్ఫరాజ్ ఉద్దీన్, ఇతర బస్తి నేతల తో కలిసి అనీష్ కుమార్ ఎమ్మెల్యేను ఆయన కార్యాలయంలో కలిశారు. స్ట్రీట్ లైట్స్, లో వాటర్ ప్రెషర్, డ్రైనేజ్, మ్యాన్ హెూల్ డామేజ్ ల సమస్యలు తీవ్రంగా ఉన్నట్లుగా తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.తమ సమస్యల పై వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు బస్తీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. హిమాయత్ నగర్ డివిజన్లో యూత్ కాంగ్రెస్ నేతలు చాలా యాక్టివ్ గా ఉన్నారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో భాగమవుతున్నందుకు అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.